


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



డిసెంబరుకు దయాఫ్రం వాల్ పనులు పూర్తి

6

## పెట్టుబడులతో రండి...
# అవకాశాలు అందుకోండి

- ఏపీలో పెట్టుబడులకున్న అవకాశాలను ప్రాంతాలవారీగా వివరించిన సీఎం
- ఏపీలోని వివిధ ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలంటూ చంద్రబాబు ఆహ్వానం
- పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరిచిన పారిశ్రామికవేత్తలు
- సింగపూర్ పర్యటనలో చివరి రోజున దిగ్గజ సంస్థలు, ప్రముఖ బ్యాంక్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు



కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరిశంకర్ నాగభూషణంలతో సీఎం చంద్రబాబు భేటీ



మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ ప్రతినిధి మైక్ బార్క్‌లేతో సమావేశమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

2

'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులున్నాయి. వ్యాపారాభివృద్ధికి పెద్దఎత్తున అవకాశాలు ఉన్నాయి. పెట్టుబడులతో వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములుకండి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్‌లోని దిగ్గజ సంస్థల ప్రతినిధులను ఆహ్వానించారు. సింగపూర్ పర్యటన చివరి రోజున పలు కంపెనీలకు చెందిన ప్రముఖులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలను ఏవిధంగా అభివృద్ధి చేయాలనే దిశగా ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను ఆయా సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. వివిధ రంగాల్లో భారీఎత్తున పెట్టుబడులు పెట్టి... కీలక కంపెనీలుగా ఉన్న కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమసెక్ హోల్డింగ్స్‌వంటి సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వేర్వేరుగా భేటీ అయ్యారు.



## జీఎస్ఎల్‌వీ ఎఫ్-16 సక్సెస్

- షార్ విజయం తెలుగువారికి గర్వకారణం: సీఎం చంద్రబాబు

అంతరిక్ష రంగంలో భారత్ మరో కీలక ముందడుగు వేసింది. 'నాసా, ఇస్రో సింథటిక్ ఎపెర్చర్ రాడార్ భూపరిశీలన ఉపగ్రహం ప్రయోగాన్ని విజయవంతం చేసింది. తిరుపతి జిల్లాలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్- షార్‌నుంచి నింగిలోకి దూసుకెళ్లిన జీఎస్ఎల్వీ-ఎఫ్16 వాహక నౌక.. 2,393 కిలోల బరువున్న 'నైసార్' ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ప్రయోగాన్ని విజయవంతం చేసిన శాస్త్రవేత్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు. షార్ నుంచి సాగిన ప్రయోగ విజయవంతం తెలుగువారికి గర్వకారణమన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో భారత్ సాధిస్తున్న ప్రగతికి, మన ఆత్మవిశ్వాసానికి ఇదొక ప్రతీకగా అభివర్ణించారు.

- వివరాలు 14 లో..



7

## 2న రైతుల ఖాతాల్లోకి రూ.3,156 కోట్లు

- అన్నదాతలకు ఉచిత బీమా పథకం
- రైతులపై జగన్‌రెడ్డి మొసలికన్నీరు
- మూడేళ్లు బీమా ప్రీమియం ఎగ్గొట్టాడు
- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

సూపర్ సిక్స్‌లో భాగమైన అన్నదాత సుఖీభవ పథకాన్ని ఆగస్టు 2న తొలివిడతగా కూటమి ప్రభుత్వం రూ.2,325 కోట్లు, పీఎం కిసాన్ కింద కేంద్రం ఇచ్చే 831.60 కోట్లు.. మొత్తం కలిపి రూ.3,156 కోట్లు రాష్ట్రవ్యాప్తంగా 46.50 లక్షల రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్టు వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.

## సింగపూర్ టూర్..
# సూపర్ సక్సెస్

### ఏపీకి తిరుగు ప్రయాణమైన సీఎం చంద్రబాబు టీం

పెట్టుబడులను ఆకర్షించటం, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతంగా పూర్తయ్యింది. మంత్రులు నారా లోకేష్, పి.నారాయణ, టీజీ భరత్ సహా ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి సింగపూర్‌లో నాలుగు రోజులపాటు అవిశ్రాంతంగా వివిధ సమావేశాలు, రౌండ్ టేబుల్ చర్చల్లో పాల్గొన్నారు. సింగపూర్‌లోని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను సందర్శించి వాటిని రాష్ట్రంలో అమలు చేసేందుకు వీలుగా అధ్యయనం చేశారు. పర్యటనలో మొత్తం 26 కార్యక్రమాలకు సీఎం చంద్రబాబు, మంత్రులు హాజరయ్యారు. పర్యటన మొదటినుంచి చివరిరోజు వరకూ క్షణం తీరిక లేకుండా ఆసాంతం రాష్ట్రాభివృద్ధి కాంక్షతో నిరంతరం చర్చలు, సంప్రదింపులు జరిపిన సీఎం టీం -బుధవారం సింగపూర్‌నుంచి తిరుగు ప్రయాణమైంది.

3



సీఎం చంద్రబాబు వెంటనడుస్తూ అభిమానంతో వీడ్కోలు పలుకుతున్న తెలుగు ప్రజలు



## ఏపీకి మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ జోన్

రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ బృందం బుధవారం సింగపూర్ సెసిల్ స్ట్రీట్‌లోని మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను సందర్శించింది. అక్కడ ఏఐ గోస్టోర్‌లోని వివిధ పరిశ్రమలు, ఆరోగ్య సంరక్షణ, ఎఫ్ఎస్ఐ, తయారీ వినియోగదారు పరిశ్రమల్లో ఏఐ వినియోగాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... జనరేటివ్ ఏఐ ఆధారిత పరిష్కారాలను కనుగొని సమన్వయం చేయడానికి ఏపిలో మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ జోన్/ టెక్నాలజీ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే, మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఆధ్వర్యాన 2026లో ఏపీలో హ్యాకథాన్ నిర్వహించాలని కోరారు.

4



5

## అట్టపెట్టెలలో నోట్లకట్టలు!

- పొరుగు రాష్ట్రంలో ఏపీ లిక్కర్ స్కాం నగదు డంపు
- సులోచన ఫార్మ్ గెస్ట్‌హౌస్‌లో స్వాధీనం చేసుకున్న సిట్
- వరుణ్ సమాచారంతో పక్కాగా దాడులు చేసిన సిట్
- 12 కార్టన్ బాక్సుల్లో రూ.11 కోట్ల నగదు సీజ్
- ఏపీ మద్యం కుంభకోణంలో వెలుగుచూసిన సంచలనం
- ఆ డంపుతో సంబంధం లేదంటూ రాజ్ కెసిరెడ్డి బుకాయింపు
- త్వరలోనే పెద్ద తలల పాత్ర బహిర్గతమయ్యే అవకాశం

చైతన్యరథం

# పెట్టుబడులతో రండి... అవకాశాలు అందుకోండి

- ఏపీలో పెట్టుబడులకున్న అవకాశాలను ప్రాంతాలవారీగా వివరించిన సీఎం
- ఏపీలోని వివిధ ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలంటూ చంద్రబాబు ఆహ్వానం
- పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరిచిన పారిశ్రామికవేత్తలు
- సింగపూర్ పర్యటనలో చివరి రోజున దిగ్గజ సంస్థలు, ప్రముఖ బ్యాంక్ ప్రతినిధులతో సీఎం వరుస భేటీలు



కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరిశంకర్ నాగభూషణంలతో సీఎం చంద్రబాబు భేటీ

సింగపూర్ (చైతన్య రథం): 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులున్నాయి. వ్యాపారాభివృద్ధికి పెద్దఎత్తున అవకాశాలు ఉన్నాయి. పెట్టుబడులతో వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములుకండి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్‌లోని దిగ్గజ సంస్థల ప్రతినిధులను ఆహ్వానించారు. సింగపూర్ పర్యటన చివరి రోజున పలు కంపెనీలకు చెందిన ప్రముఖులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలను ఏవిధంగా అభివృద్ధి చేయాలనే దిశగా ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను ఆయా సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. వివిధ రంగాల్లో భారీఎత్తున పెట్టుబడులు పెట్టి... కీలక కంపెనీలుగా ఉన్న కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమసెక్ హెూల్డింగ్స్‌వంటి సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వేర్వేరుగా భేటీ అయ్యారు. రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజటల్ టౌన్‌షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరీశంకర్ నాగభూషణంలతో సీఎం చర్చించారు. అమరావతి, విశాఖ, తిరుపతివంటి నగరాల్లో ఐటీ పార్కులు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశం ఉందని సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టుల ద్వారా అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించుకున్నామనే అంశాన్ని సీఎం చర్చించారు. హైదరాబాద్- బెంగళూరు- అమరావతి- చెన్నైల మధ్య ఎయిర్ పోర్టు ఎకనమిక్ కారిడార్ గురించి సీఎం ఆ సంస్థ ప్రతినిధులకు చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఉన్న మొత్తం ఐటీ పార్కుల్లో 30-35 శాతం ఐటీ పార్కుల్లో తాము పెట్టుబడులు పెట్టామని ఆ సంస్థ ప్రతినిధులు చంద్రబాబు దృష్టికి తెచ్చారు. రియల్ ఎస్టేట్ సహా పారిశ్రామిక రంగాల్లో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు కెపిటాల్యాండ్ ఇండియా ప్రతినిధులు ఆసక్తి కనబరిచారు.

## డాల్ఫిన్ సిటీ... బొటానికల్ గార్డెన్


మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ సంస్థతో జరిగిన సమావేశంలో వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్శిటీ కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్‌పీరియెన్స్ జోన్ల ఏర్పాటువంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. వైజాగ్, తిరుపతి వంటి ప్రాంతాల్లో ఎకో టూరిజం రంగంలో భాగస్వామ్యంతో వెళ్తే చక్కటి అభివృద్ధి సాధించవచ్చని ఆ గ్రూప్ సీఈఓ మైక్ బార్క్‌లేకు సీఎం సూచించారు. సింగపూర్ గార్డెన్ సిటీ, జూపార్క్ మోడళ్లను ఏపీలో అమలు చేసే అంశంపై సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. వైజాగ్‌లో డాల్ఫిన్ సిటీ, అమరావతిలో బొటానికల్ గార్డెన్ ఏర్పాటుకు ప్రణాళికలతో వెళు _న్నామని.. వాటిల్లో మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయాలని కోరారు. ఈమేరకు ఆయా రంగాల్లో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్ లే సుముఖత వ్యక్తం చేశారు. ఇక పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్- ఎస్ఎంబీసీ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో ముఖ్యమంత్రి సమాలోచనలు జరిపారు. లేపాక్షి, ఓర్వకల్లు ప్రాంతాల్లో ఏర్పాటు చేయబోతున్న డ్రోన్ సిటీ, డిఫెన్స్, సివిల్ ఏరోస్పేస్ కారిడార్‌వంటి ప్రాజెక్టుల గురించి రాజీవ్ కన్నన్‌కు సీఎం వివరించారు. ఓర్వకల్లు, లేపాక్షిలోని ప్రాజెక్టులకు అవసరమైనమేరకు ఫైనాన్సింగ్ చేసే అంశంపై కన్నన్‌తో కీలక చర్చ జరిగింది. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పారిశ్రామి కారిడార్ల ప్రణాళికలకూ సహకారం అందించాలని సీఎం కోరారు. ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలిస్తామని రాజీవ్ కన్నన్ చెప్పారు.




మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ ప్రతినిధి మైక్ బార్క్‌లేతో సమావేశమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

## ఎంఎస్ఎంఈలు... ఏపీఐఐసీ... జాయింట్ వెంచర్లు

పెట్టుబడుల రంగంలో దిగ్గజ కంపెనీగా ఉన్న టెమాసెక్ హెల్డింగ్స్ సంస్థకు చెందిన పోర్ట్ ఫోలియో డెవలప్మెంట్, కార్పొరేట్ స్ట్రాటజీ విభాగం జాయింట్ హెడ్ దినేష్ ఖన్నాతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ఆ సంస్థనుంచి సహకారం కోరారు. ఎంఎస్ఎంఈ రంగంలో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు భాగస్వాములుగా ఉండేందుకు టెమాసెక్ హెల్డింగ్స్ ఆసక్తి కనబరిచింది. అలాగే ఏపీఐఐసీతో కలిసి పనిచేస్తే అభివృద్ధికి మరింత ఉపయుక్తంగా ఉంటుందని సీఎం సూచించారు. దీంతోపాటు వివిధ రంగాల్లో జాయింట్ వెంచర్ ప్రాజెక్టులు చేపట్టే అంశంపైనా చంద్రబాబు- దినేష్‌ఖన్నా మధ్య జరిగిన చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్యారోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పనవంటి రంగాల్లో ఏపీలోవున్న అవకాశాలను దినేష్ ఖన్నాకు సీఎం వివరించారు. ఈమేరకు వివిధ రంగాల్లో ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని ఖన్నా చెప్పారు. ఈ వరుస సమావేశాల్లో మంత్రులు నారాయణ, టీజీ భరత్, ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్-ఎస్ఎంబీసీ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో సీఎం చంద్రబాబునాయుడు భేటీ




టెమసెక్ హోల్డింగ్స్ ప్రతినిధి దినేష్ ఖన్నాతో సీఎం చంద్రబాబు సమావేశం

చైతన్యరథం

# సింగపూర్ పర్యటన సూపర్ సక్సెస్

## ఏపీకి తిరుగు ప్రయాణమైన సీఎం చంద్రబాబు



సింగపూర్ (చైతన్య రథం): పెట్టుబడులను ఆకర్షించటం, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతంగా పూర్తయ్యింది. మంత్రులు నారా లోకేష్, పి.నారాయణ, టీజీ భరత్ సహా ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి సింగపూర్‌లో నాలుగు రోజులపాటు అవిశ్రాంతంగా వివిధ సమావేశాలు, రౌండ్ టేబుల్ చర్చల్లో పాల్గొన్నారు. సింగపూర్‌లోని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను సందర్శించి వాటిని రాష్ట్రంలో అమలు చేసేందుకు వీలుగా అధ్యయనం చేశారు. పర్యటనలో మొత్తం 26 కార్యక్రమాలకు సీఎం చంద్రబాబు, మంత్రులు హాజరయ్యారు. పర్యటన మొదటినుంచి చివరిరోజు వరకూ క్షణం తీరిక లేకుండా ఆసాంతం రాష్ట్టాభివృద్ధి కాంక్షతో నిరంతరం చర్చలు, సంప్రదింపులు జరిపారు. సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, మాజీ ప్రధాన మంత్రి, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్, అలాగే వాణిజ్య, పరిశ్రమల మంత్రి టాన్ సీ లెంగ్, సెక్యూరిటీ, హోంవ్యవహారాల మంత్రి కె.షణ్ముగం తదితరులతో సీఎం సమావేశమై ఏపీ-సింగపూర్ మధ్య సహకారాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలోనూ భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. గత పాలకుల చర్యల కారణంగా ఏపీ సింగపూర్ మధ్య దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించటంలో ముఖ్యమంత్రి సఫలీకృతమయ్యారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులు మళ్లీ ఆంధ్రప్రదేశ్ వైపు తిరిగి చూసేలా చేయగలిగారు. గతంలోజరిగిన తప్పిదాలను సరిదిద్దుకునేందుకు వచ్చినట్టు అక్కడి ప్రభుత్వ ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించి చెప్పారు. నవంబరు 14-15తేదీల్లో విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు హాజరుకావాల్సిందిగా సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధుల్ని సీఎం ఆహ్వానించారు. సింగపూర్‌లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులే పర్యటన ఆసాంతం ముఖ్యమంత్రి బృందానికి సహాయ సహకారాలు అందించారు.

### నిర్విరామంగా సమావేశాలు- సందర్శనలు

మరోవైపు సుర్బానా జురాంగ్, సెంబ్ కార్ప్, ఎస్ఐఏ ఇంజనీరింగ్, ఏఐ సింగపూర్, కెప్పెల్ కార్పొరేషన్, జీఐసీ, ఎస్ఎంబీసీ, కాపిటాల్యాండ్ ఇన్వెస్ట్మెంట్, ఎవర్సెండై ఇంజనీరింగ్, టామ్ సెక్, విల్మర్, టీవీఎస్ మోటార్స్, మండై వైల్డ్ లైఫ్, అదానీ పోర్ట్స్ తదితర కంపెనీల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలోని అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్రంలో అమలు చేస్తున్న పారిశ్రామిక అనుకూల పాలసీల గురించి సీఎం అవగాహన కల్పించారు. భారతదేశంలో పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలోకి వచ్చే కంపెనీలకు పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నట్టు సీఎం చెప్పారు. పట్టణాభివృద్ధి, ఐటీ, ఏఐ, ఫిన్‌టెక్, మారిటైమ్, పోర్ట్స్ మౌలిక సదుపాయాలపై నిర్వహించిన వేర్వేరు రౌండ్‌టేబుల్ సమావేశాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి ఇక్కడి వనరుల్ని వినియోగించుకుని పెట్టుబడులు పెట్టాలని సింగపూర్ పారిశ్రామికవేత్తలను కోరారు. దీంతోపాటు సింగపూర్‌లోని ప్రతిష్టాత్మక హౌసింగ్ ప్రాజెక్టు బిడదారి ఎస్టేట్, జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్, టువాస్ పోర్టు, సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్‌ను సీఎం బృందం సందర్శించింది. ఆయా ప్రాజెక్టుల్లో అమలు చేస్తోన్న అత్యుత్తమ, ఆధునిక విధానాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించింది.

### ఆకట్టుకున్న తెలుగు డయాస్పోరా

మొత్తం పర్యటనలో సింగపూర్‌లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా ఫ్రమ్ సౌత్ ఈస్ట్ ఏషియా సమావేశం విశేషంగా నిలిచింది. పర్యటన ఆరంభంలో సింగపూర్‌తో పాటు సమీపంలోని ఐదు దేశాలనుంచి వచ్చిన తెలుగువారు ఆత్మీయ, అభిమానాలతో ముఖ్యమంత్రి బృందానికి ఘనస్వాగతం పలికారు.

పర్యటన చివరి రోజైన బుధవారం కూడా సీఎం చంద్రబాబు, మంత్రులు వివిధ కార్యక్రమాల్లో పాల్గొని రాష్ట్రానికి తిరుగు ప్రయాణమయ్యారు. పర్యటన ముగించుకుని స్వదేశానికి బయల్దేరిన సీఎం చంద్రబాబుకు సింగపూర్‌లోని తెలుగు ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన బసచేసిన హోటల్‌కు తరలి వచ్చిన స్థానిక తెలుగు ప్రజలు.. వీడ్కోలు పలికే సమయంలో 'జై సీబీఎన్' అంటూ నినాదాలు చేశారు.

మరోవైపు సింగపూర్‌లోని తెలుగు ప్రజలు చూపిన ఆత్మీయతకు, ప్రేమాభిమానాలకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. సింగపూర్ నుంచి బయల్దేరిన సీఎం రాత్రి 10.30 గంటలకు హైదరాబాద్ చేరుకోనున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి వెంటనే బయల్దేరి రాత్రికే విజయవాడ చేరుకుంటారు.









# ఏపీకీ మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ జోన్

## సంస్థ ప్రతినిధులకు ఐటీ మంత్రి లోకేష్ ఆహ్వానం - సింగపూర్ సెంటర్‌ను సందర్శించిన మంత్రుల బృందం



సింగపూర్ (చైతన్య రథం): రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ బృందం సింగపూర్ సెసిల్ స్ట్రీట్‌లోని మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను సందర్శించారు. అక్కడ ఏఐ గోస్టోర్‌లోని వివిధ పరిశ్రమలు, ఆరోగ్య సంరక్షణ, ఎఫ్ఎస్ఐ, తయారీ వినియోగదారు పరిశ్రమల్లో ఏఐ వినియోగాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రత్యేకతలను వివరిస్తూ...వ్యాపారులు, వినియోగదారులు, ప్రేక్షకుల కోసం సంయుక్తంగా రిటైల్, ఎడ్యుకేషన్ మద్దతును అందించేందుకు మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్‌సెంటర్ ఏర్పాటుచేసినట్టు చెప్పారు. ఎగ్జిక్యూటివ్ బ్రీఫింగ్‌లు, పరిశ్రమ పరిష్కారాలను ఊహించడం,ఆవిష్కరణల వర్క్‌షాప్‌లు, హ్యాండ్స్-ఆన్ ల్యాబ్‌లు, క్లయింట్ల డిజిటల్ పరివర్తన మార్గాలపై దృష్టి సారించడంవరకు ఇక్కడ తమసేవలు విస్తరించినట్టు చెప్పారు. ముఖ్యంగా ఈ కేంద్రాలను ఐబీఎం, డెల్‌వంటి కీలకమైన మైక్రోసాఫ్ట్ కస్టమర్లు, ప్రభుత్వ రంగ సంస్థలు టెక్నాలజీ ఇంటిగ్రేషన్, ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం ఉపయోగిస్తున్నాయని తెలిపారు. ఐబీఎం- మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ జోన్ ప్రత్యేకంగా క్లయింట్‌లకు అజ్యూర్, కాపిలాట్ వంటి సాంకేతికతలను ఉపయోగించి ఏఐ ఆధారిత వ్యాపార పరిష్కారాలను చూపడంలో సహకరిస్తుందని చెప్పారు. అనంతరం ఎక్స్‌పీరియన్స్ సెంటర్ చాంబర్‌లో మైక్రోసాఫ్ట్ గవర్నమెంట్ ఎఫైర్స్ హెడ్ మార్కస్ లోహ్,సెలా హెడ్ జాస్మిన్ బేగం,సిటిఓ మార్క్ సౌజాలతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు.

### క్వాంటమ్ వ్యాలీలో హ్యాకథాన్ నిర్వహించండి

ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... జనరేటివ్ ఏఐ ఆధారిత పరిష్కారాలను కనుగొని సమన్వయం చేయడానికి ఏపిలో మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ జోన్/ టెక్నాలజీ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. భారతదేశంలోని అతిపెద్ద నైపుణ్యం కలిగిన ఐటీ నిపుణులసమూహాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి,యూఎస్‌ఏలోని భారతీయ ఐటీ శ్రామికశక్తిలో 25శాతం కంటే ఎక్కువ మంది తెలుగు సమాజం నుండి వచ్చారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్క్‌లో అజూర్ ఓపెన్ ఏఐ సర్వీస్, మైక్రోసాఫ్ట్ కోపైలట్‌ను ఉపయోగించి పరిష్కారాలను అన్వేషించడానికి మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఆధ్వర్యాన 2026లో హ్యాకథాన్ నిర్వహించాలని విజ్ఞప్తిచేశారు. అందుకు అవసరమైన అన్ని సౌకర్యాలనూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ భాగస్వామ్యంతో జనరేటివ్ ఏఐ, హైబ్రిడ్ క్లౌడ్, మైక్రోసాఫ్ట్ ఉత్పత్తులలో నైపుణ్యం కలిగిన ఐటీ వర్క్‌ఫోర్స్‌ను అభివృద్ధి చేయడానికి ఏపిలోని టాలెంట్ పూల్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు.

### ఇన్ఫినియన్ సెమీకండక్టర్స్ యూనిట్ సందర్శన

అనంతరం మంత్రి లోకేష్ బృందం ఇన్ఫినియన్ సెమీకండక్టర్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను సందర్శించింది. ఈ సందర్భంగా ఇన్ఫినియన్ ప్రెసిడెంట్, ఎండి సిఎస్ చువాతో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఏపిలో ఈఎంసీలు లేదా పారిశ్రామిక పార్కులలో సెమీకండక్టర్స్ తయారీ(బ్యాక్ ఎండ్/ అసెంబ్లింగ్, టెస్టింగ్)కి అనుబంధంగా ప్యాకేజింగ్,టెస్టింగ్‌యూనిట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. పవర్ మాడ్యూల్స్, ఇన్వర్టర్లు, బీఎంఎస్ వ్యవస్థలను రూపొందించడానికి స్థానిక ఈవీ పర్యావరణ వ్యవస్థ ప్రధాన సంస్థలతో భాగస్వామ్యం వహించాలని సూచించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈవీ తయారీ యూనిట్లకు పెద్దఎత్తున ప్రోత్సాహకాలు అందిస్తోంది.ఇందుకు తిరుపతి శ్రీసిటీ,అనంతపురం,కృష్ణా జిల్లావంటి క్లస్టర్లలో ఓఈఎం (ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరర్)లు ఆసక్తిగా ఉన్నారన్నారు. ఇంజనీర్లు, టెక్నీషియన్ల శిక్షణ కోసం సెమీకండక్టర్ స్కిల్ అకాడమీ ఏర్పాటు చేయడానికి ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు సహకారం అందించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.



# ‘టెమసెక్’తో లోకేష్ భేటీ




- **సంస్థ పతినిధి దినేష్ ఖన్నాతో సుదీర్ఘ సమావేశం**
- **ఏపీలో సెమీకండక్టర్స్ యూనిట్ ఏర్పాటుకు ఆహ్వానం**
- **ఐవీపీ సెమీ ఫౌండర్ రాజా మాణిక్కంతోనూ భేటీ**

సింగపూర్ (చైతన్య రథం): ఐవీపీ సెమి ఫౌండర్ రాజా మాణిక్కంతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ సింగపూర్ షాంగ్రీలా హోటల్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో సెమీకండక్టర్ పరికరాల తయారీ కేంద్రం లేదా చిప్ డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు రాష్ట్ర పారిశ్రామిక క్లస్టర్‌లలో అందిస్తున్న ప్రోత్సాహకాలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఐవీపీ సెమీ పర్యావరణ వ్యవస్థ-నిర్మాణ నైపుణ్యాన్ని ఉపయోగించి పరికరాల తయారీకి సహా సరఫరా దారులుగా ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. భారతదేశ సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థలో తమిళనాడుకు పొరుగున ఉన్న ఏపీ ప్రాంతీయ సహకారాన్ని తీసుకోవాలని మంత్రి లోకేష్ సూచించారు.ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచర ఎగ్జిక్యూటివ్‌లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని రాజా మాణిక్కం హామీ ఇచ్చారు.

### డీటీడీఎస్ సీఈవోతో..

డీటీడీఎస్ గ్రూప్ సీఈవో బిఎస్ చక్రవర్తితో మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. డీటీడీఎస్ పర్యావరణ వ్యవస్థ నిర్మాణ నైపుణ్యాన్ని ఉపయోగించి పరికరాల తయారీకి ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈలకు సహకరించాలని విజ్ఞప్తిచేశారు. భారతదేశ సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థలో ప్రాంతీయసహకారాన్ని గుర్తించి తమిళనాడుతోపాటు ఏపీ సేవలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### క్యాపిటాల్యాండ్ సీఈవోతో సమావేశం

క్యాపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ సీఈవో సంజీవ్ దాస్ గుప్తాతో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. సీఎల్ఐ స్థిరమైన పెట్టుబడులకు ప్రాధాన్యతనిస్తున్నందున విశాఖలోని డేటా సెంటర్‌లను వారి క్యాప్టివ్ పవర్ ప్లాంట్ల ద్వారా పునరుత్పాదక శక్తితో పూర్తిగా శక్తివంతం చేయవచ్చని సూచించారు. సాంప్రదాయ సాఫ్ట్‌వేర్ కంపెనీలు వైజాగ్‌వంటి టైర్-2 నగరాలకు తరలివస్తున్న నేపథ్యంలో వైజాగ్, విజయవాడలో ఐటీ/ సాఫ్ట్‌వేర్ పార్కులు, మిశ్రమాభివృద్ధి నమూనాల ఏర్పాటును పరిశీలించాలని సూచించారు. రాష్ట్రంలోని కీలకమైన పారిశ్రామిక కారిడార్‌లలో పారిశ్రామిక గిడ్డంగులు/ పారిశ్రామిక పార్కుల ఏర్పాటు చేయాలని కోరారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాల న్నారు. దీనిపై సంజీవ్ దాస్ గుప్తా స్పందిస్తూ... ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ ఎగ్జిక్యూటివ్‌లతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.




# ఏపీకి జీసీసీ సెంటర్




- **ఏపీలోవున్న అవకాశాలను వివరించిన మంత్రి లోకేష్**
- **సంస్థను ఏపీకి విస్తరించాలని ఏ బీమ్ కన్సల్టింగ్ ఎండీకి ఆహ్వానం**

సింగపూర్ (చైతన్య రథం): ఎ బీమ్ కన్సల్టింగ్ సంస్థ మేనేజింగ్ డైరక్టర్ యానో టోమోకాజుతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. ఐటీ సహా డాటా సిటీగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో జీసీసీ సెంటర్ల ఏర్పాటుకు పలు అంతర్జాతీయ సంస్థలు ముందుకు వస్తున్న విషయాన్ని యానోతో చర్చించారు. ఇటీవల ఎఎన్ఎస్ఆర్ సంస్థ విశాఖలో జీసీసీ ఏర్పాటుకు ఎంఓయు కుదుర్చుకున్న విషయాన్నీ ప్రస్తావించారు. జీసీసీలకు అన్నివిధాలా అనుకూలమైన ఎకోసిస్టమ్ కలిగిన విశాఖపట్నంలో ఎ బీమ్ కన్సల్టింగ్ సంస్థ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేయాలని కోరారు. ఏపీలో స్కిల్డ్ వర్క్ ఫోర్స్, కాస్ట్ అడ్వంటేజ్‌ను పరిగణనలోకి తీసుకొని ఎ బీమ్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సేవలకు విశాఖను ప్రాంతీయ కేంద్రంగా ఎంపిక చేసుకోవాలని సూచించారు. దీనిపై ఎ బీమ్ కన్సల్టింగ్ సంస్థ మేనేజింగ్ డైరక్టర్ యానో టోమోకాజు స్పందిస్తూ... తమ సంస్థ స్ట్రాటజీ, మేనేజ్‌మెంట్ ఐటీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఏఐ, క్లౌడ్, సెక్యూరిటీ, అవుట్ సోర్సింగ్ సేవలను అందిస్తుందని వివరించారు. సింగపూర్, థాయ్‌ల్యాండ్, ఇండోనేషియా, మలేషియా, వియత్నాంలో తమ సంస్థకు దాదాపు 1200మంది నిపుణులైన కన్సల్టెంట్లు ఉన్నారన్నారు. భారత్‌లో డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్, శాప్ ఆధారిత సేవలను అందించడంపై దృష్టి సారిస్తున్నట్టు చెప్పారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను తగురీతిన పరిశీలిస్తామని మంత్రి లోకేష్‌కు ఎండి యానో హామీ ఇచ్చారు.

# అట్టపెట్టెలలో నోట్లకట్టలు!

- పొరుగు రాష్ట్రంలో ఏపీ లిక్కర్ స్కాం నగదు డంపు
- సులోచన ఫార్మ్ గెస్ట్‌హౌస్‌లో స్వాధీనం చేసుకున్న సిట్
- వరుణ్ సమాచారంతో పక్కాగా దాడులు చేసిన సిట్
- 12 కార్టన్ బాక్సుల్లో రూ.11 కోట్ల నగదు సీజ్
- ఏపీ మద్యం కుంభకోణంలో వెలుగుచూసిన సంచలనం
- ఆ డంపుతో సంబంధం లేదంటూ రాజ్ కెసిరెడ్డి బుకాయింపు
- త్వరలోనే పెద్ద తలల పాత్ర బహిర్గతమయ్యే అవకాశం
- ఢిల్లీ, చత్తీస్‌గఢ్‌లను తలదన్నే మద్యం స్కాంగా గుర్తింపు



హైదరాబాద్, విజయవాడ (చైతన్య రథం): ఏపీ మద్యం కేసులో బుధవారం మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకొచ్చాయి. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో కొత్త కోణాలు బయట పడుతున్నాయి. నిందితుల నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు చేపట్టిన సిట్ అధికారులు భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. రాజ్ కెసిరెడ్డి సూచన మేరకు 12 బాక్సుల్లో భద్రపరిచిన రూ.11కోట్ల నగదును అధికారులు సీజ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారంలోని సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్‌లో అక్రమ మద్యం నగదు డంపును గుర్తించారు. లిక్కర్ స్కామ్‌లో ఏ-40 వరుణ్ పురుషోత్తం నోట సంచలన నిజాలు వెల్లడయ్యాయి. అతని వాంగ్మూలం ఆధారంగా తనిఖీలు చేపట్టిన అధికారులకు భారీగా నగదు పట్టు బడింది. నగదు సీజ్ ఘటనలో చాణక్య, వినయ్ పాత్రపైనా సిట్ బృందం విచారణ చేపట్టింది.

రాజ్ కెసిరెడ్డి, చాణక్య ఆదేశాల మేరకు జూన్ 2024లో వినయ్ సాయంతో వరుణ్ రూ.11 కోట్ల నగదువున్న 12అట్ట పెట్టెలను ఆఫీస్ ఫైళ్ల పేరిట దాచి నట్టు సిట్ అధికారులు గుర్తించారు. నిన్న దుబాయ్ నుంచి వచ్చిన వరుణ్ పురుషోత్తంను శంషాబాద్ విమానాశ్రయంలో సిట్ అధికారులు అదుపులోకి తీసు కున్నారు. ఏపీ మద్యం కుంభకోణంలో రాజ్ కెసిరెడ్డి వసూళ్ల బృందంలో వరుణ్ కీలక వ్యక్తి. అతడినుంచి సిట్ అధికారులు కీలక సమాచారం రాబట్టారు. వరుణ్ పై విజయవాడ కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్ కూడా జారీచేసింది. వరుణ్ పురుషోత్తం నేరాన్ని అంగీకరించి నిజాలు బయట పెట్టడంతో.. లిక్కర్ స్కామ్‌కు చెందిన భారీ నగదు నిల్వల విషయం వెలుగులోకి వచ్చింది. మరి కొన్నిచోట్ల సిట్ సోదాలు నిర్వహించే అవకాశముంది. వైకాపా ప్రభుత్వంలో ముఖ్యనేతల పాత్రపైనా సిట్‌కు కీలక సమాచారం లభ్య మైనట్టు సమాచారం. పూర్తి ఆధారాలతో త్వరలో కొందరు పెద్ద తలకాయల పాత్రను సిట్ బహిర్గతం చేసే అవకాశముందన్న సమాచారం ఆసక్తి రేకెత్తిస్తోంది.

## ఫామ్ హౌస్ యజమాని విజయేందర్రెడ్డి?

వర్ధమాన్ కళాశాల వద్దనున్న సులోచన ఫార్మ్ గెస్ట్‌హౌస్ యజమానిని విజయేందర్రెడ్డిగా గుర్తించారు. ఆయన తల్లి సులోచన పేరిట ఫామ్‌హౌస్ ఉంది. అక్కడే వర్ధమాన్ కళాశాల క్రీడా ప్రాంగణం, వసతిగదులున్నాయి. స్టోర్ రూంలో బియ్యం బస్తాల మధ్య అట్టపెట్టెల్లో నగదు దాచి ఉంచారు.

పక్కా సమాచారంతో వెళ్లిన ఏపీ సిట్ అధికారులు రూ.11 కోట్ల నగదు డంపును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నగదుపై ఈడీ, ఐటీ దృష్టి సారించే అవకాశముంది. ఏపీ సిట్ తొలి ఛార్జిషీట్‌లోనే యూపీ డిస్టిలరీ పేరు ప్రస్తావించింది. 16డిస్టిలరీల ముడుపులే రూ.1,677.68 కోట్లుగా సిట్ గుర్తించింది. రాజ్ కెసిరెడ్డి బినామీ సంస్థనే యూపీ డిస్టిలరీస్. హైదరాబాద్‌లోని అరేట్ ఆసుపత్రి డైరెక్టర్లుగా తీగల ఉపేందర్రెడ్డి, విజయేందర్రెడ్డి ఉన్నారు.



## ఢిల్లీ, చత్తీస్‌గడ్‌లను తలదన్నే కుంభకోణం

ఢిల్లీ మద్యం కుంభకోణం గురించి విన్నాం. ఛత్తీస్‌గడ్ మద్యం స్కాం గురించి చదివాం. రాష్ట్రంలో జగన్ జమానాలో సాగిన మద్యం కుంభకోణం వీటన్నిటినీ తలదన్నే స్థాయిలో కనిపిస్తోంది. దేశచరిత్రలోనే అతి భారీ లిక్కర్ స్కాంగా ఇప్పటికే అంచనాలు వెలువడ్డాయి. అత్యధిక మద్యం సరఫరా ఆర్డర్లు దక్కించుకున్న కంపెనీలు, డిస్టిలరీల నుంచి నాటి ప్రభుత్వ పెద్దలు రూ.3,500 కోట్ల ముడుపులు కొల్లగొట్టారని సిట్ ప్రాథమికంగా తేల్చింది. ఈ కుంభకోణంతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు రూ.18,860 కోట్లమేర నష్టం వాటిల్లిందని కూటమి ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రంలో ప్రకటించింది. దీన్నిబట్టి ఇది ఎంత పెద్ద కుంభకోణమో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వరంగ కార్పొరేషన్ల చేతుల్లోని మద్యం వ్యాపారాన్ని ప్రైవేటు వ్యాపారులకు అప్పగించడం ద్వారా ఢిల్లీలో కుంభకోణానికి పాల్పడితే.. ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వమే మద్యం వ్యాపారం నిర్వహించి భారీ దోపిడీకి పాల్పడింది.


## వరుణ్‌ను మరింత లోతుగా విచారణ

మద్యం కుంభకోణం కేసులో ఏ40గా ఉన్న వరుణ్ పురుషోత్తంను విజయవాడ సిట్ కార్యాలయానికి తరలించారు. నిన్న దుబాయ్ నుంచి వచ్చిన వరుణ్ పురుషోత్తంను శంషాబాద్ విమానాశ్రయంలో సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఏపీ మద్యం కుంభకోణంలో రాజ్ కెసిరెడ్డి వసూళ్ల బృందంలో వరుణ్ కీలక వ్యక్తి. అతడినుంచి సిట్ కీలక సమాచారం రాబట్టింది. వరుణ్‌పై విజయవాడ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ కూడా జారీ చేసింది. వరుణ్ పురుషోత్తం నేరాన్ని అంగీకరించి నిజాలు బయట పెట్టడంతో లిక్కర్ కుంభకోణానికి చెందిన భారీ నగదు నిల్వల విషయం వెలుగులోకొచ్చింది. వరుణ్ వాంగూల్మం ఆధారంగా హైదరాబాద్ శివారులోని ఫాంహౌస్‌లో పట్టుబడిన రూ.11 కోట్లు విజయవాడకు తరలించారు. మరింత సమాచారం సేకరణకు వరుణ్‌ను సిట్ అధికారులు విచారిస్తున్నారు. బుధవారం ఐదు గంటలకు పైగా వరుణ్‌ను సిట్ విచారించింది. మద్యం ముడుపుల కేసులో వివిధ కోణాల్లో సిట్ ప్రశ్నిస్తోంది. రాజ్ కెసిరెడ్డి ముఠాలో పరారీలో ఉన్న కిరణ్‌కుమార్ రెడ్డి, అవినాష్‌రెడ్డి, సైమన్, శివకుమార్, రాజీవ్ ప్రతాప్, బెప్రోన్ పాత్రలపై సిట్ లోతుగా ఆరాతీస్తోంది. ఎవరి ఆదేశాలతో మద్యం కుంభకోణం డబ్బు ఫాంహౌస్‌లో డంప్ చేశారు? ఎక్కడెక్కడ ఎంత మొత్తం డంప్ చేశారు? అనే కోణంలో విచారణ సాగుతోంది.

ఇదిలావుంటే, వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడు రాజ్ కెసిరెడ్డి ఏసీబీ కోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. హైదరాబాద్‌లోని కాచారంలో సిట్ సీజ్ చేసిన రూ.11 కోట్లతో తనకు సంబంధం లేదని పేర్కొన్నారు. ఫాంహౌస్ యజమాని విజయేందర్రెడ్డికి పలు వ్యాపారాలున్నాయన్నారు. ఆయనకు ఇంజినీరింగ్ కాలేజీ, ఆస్పత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు ఉన్నాయని.. ఆయా కంపెనీలకు రూ.వందల కోట్ల టర్నోవర్ ఉందని రాజ్ కెసిరెడ్డి తన అఫిడవిట్‌లో పేర్కొన్నారు.

## మీ నిస్వార్థ దాతృత్వం స్ఫూర్తిదాయకం: చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): సినీ నటుడు సోనూసూదుకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు పెడుతూ 'మీ నిస్వార్థ దాతృత్వం, ఆపదలో ఉన్నవారికి చేసిన సాయం దేశవ్యాప్తంగా ఎంతోమంది జీవితాలకు ఉపయోగపడింది' అని కొనియాడారు. సోనూసూద్ ఆయురారోగ్యాలతో మరిన్ని పుట్టిన రోజులు చేసుకోవాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్‌పై సోనూసూద్ స్పందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.




చైతన్యరథం

# డిసెంబర్ నాటికి డయాఫ్రమ్ వాల్ పనులు

**వచ్చే ఏడాది మార్చి నాటికి గ్యాప్-1 పనులు - జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు - పోలవరం ఎడమ కాలువ పనులపై సమీక్ష**

అమరావతి (చైతన్యరథం): పోలవరం ప్రాజెక్ట్, పోలవరం ఎడ మ ప్రధాన కాలువ పనుల పురోగతిపై మంత్రి నిమ్మల రామానా యుడు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ జి.సాయిప్రసాద్, అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, ఆయా ప్రాజెక్టుల ఎస్ఈలు, ఈఈలు, ఏజెన్సీల ప్రతినిధులు, ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులతో పాటు పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు వేగంగా జరుగుతున్నట్లు సంబంధిత అధి కారులు తెలిపారు. డయాఫ్రమ్ వాల్ 25,238 చదరపు మీటర్లు పూర్తి చేసి 40 శాతం పురోగతి సాధించిందన్నారు. డయాఫ్రమ్ వాల్ 373 ప్యానల్స్‌కు గాను ఇప్పటికే క్రిటికల్‌గా ఉన్న 130 ప్యానల్స్ పూర్తి చేశామని వివరించారు. వరద కాలంలో కూడా డయాఫ్రమ్ వాల్ పనులు ఆగకుండా డీ వాటరింగ్ చేసుకుంటూ 2025 డిసెంబర్‌కు పూర్తి చేస్తామన్నారు. గ్యాప్-1 ఎర్త్ కమ్ రాక్ ఫీల్ డ్యామ్ పనులు, 2026 మార్చి నాటికి పూర్తి చేసే లక్ష్యంగా జరుగుతున్నాయని తెలిపారు. గ్యాప్-2 ఈసీఆర్ఎఫ్ డ్యామ్ డిజైన్స్ సీడబ్ల్యూసీ, పీపీఏ ఆమోదం పొందిన వెంటనే నవంబర్‌కు పనులు మొదలు పెడతామని చెప్పారు. పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తిచేసి 2025 కల్లా ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తీసుకువెళ్లేలా చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. పోలవరం ఎడమ కాలువ పనుల పురోగతికి సంబంధించి నేషనల్ హైవే క్రాసింగ్‌ల దగ్గర బ్రిడ్జల పనులు ఆగస్టు లోగా పూర్తి చేయాలన్నారు. గత ఐదేళ్ల పాలనలో జగన్‌రెడ్డి పోలవరం ఎడమ కాలువకు ఒక్క రూపాయి గాని, ఒక తట్ట మట్టి పనులు గానీ చేయలేదని మండిపడ్డారు.



## కేంద్ర మంత్రులను కలిసిన సత్యకుమార్

**- 2న గడ్కరీ పర్యటన ఏర్పాట్లపై చర్చ**
**- రహదారులు, ప్రాజెక్టులపై సమావేశం**



అమరావతి (చైతన్యరథం): న్యూఢిల్లీలో కేంద్ర రావాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్‌తో కలిసి వైద్య మంత్రి సత్యకుమార్ యాదవ్ కలిసి సమావేశమయ్యారు. శ్రీ సత్యసాయి, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన వివిధ రహదారుల విస్తరణ, కొత్త మార్గాలు, అభివృద్ధి ప్రాజెక్టులపై చర్చించారు. రాష్ట్రంలో రూ.9,500 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవం కోసం ఆగస్టు 2న ఏపీకి నితిన్ గడ్కరీ రానున్న నేపథ్యంలో ఏర్పాట్లపై మాట్లాడారు. ఈ పర్యటన ఏర్పాట్ల గురించి ఆయనకు మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన అంశాలపై కూడా చర్చించారు. అనంతరం రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కూడా మర్యాదపూర్వకంగా కలిశారు. ఏపీలో వివిధ రైల్వే ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. అలాగే రాష్ట్రంలో సెమీ కండక్టర్ పరిశ్రమ ఏర్పాటుకు సహకరించాలని కోరారు.

## దళిత హక్కుల పరిరక్షణే ధ్యేయం

**- అట్రాసిటీ కేసుల్లో నిర్లక్ష్యం వద్దు**
**- బాధితులకు పోలీసులు అండగా ఉండాలి**
**- ఎస్సీ కమిషన్ ఛైర్మన్ శామ్యూల్ జవహర్**



విజయవాడ (చైతన్యరథం): దళితుల హక్కులను కాపాడటమే లక్ష్యంగా ఎస్సీ కమిషన్ పనిచేస్తుందని ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ తెలిపారు. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లోని ఎస్సీ కమిషన్ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమ సమాజ నిర్మాణం, కుల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఈ ఏడాది మొత్తం 135 ఎట్రాసిటీ కేసులు వచ్చాయి. గత మూడు నెలల్లో 78 కేసులు వచ్చాయని వివరించారు. ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం 13 అట్రాసిటీ కేసులు వస్తే అందులో మూడు కేసులు మాత్రమే నమోదు చేశారు. అధికారులు వాటిని నమోదు చేయడం లేదని అర్ధమ వుతుంది. కేసు నమోదు చేసి సవివరమైన రిపోర్టు పంపించాలని తెలిపారు. భూములకు సంబంధించి రీ సర్వేలో పోలీసులకు ఏమైనా ఫిర్యాదులు వస్తే తీసుకోవాలన్నారు. రెసిడెన్షియల్ హాస్టల్స్‌లో సీట్ల కోసం చాలా డిమాండ్ ఉందని, 300 సీట్లకు 3,000 మంది దరఖాస్తు చేసే పరిస్థితులు ఉన్నాయ ని, దీనిని సరిచేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సుబ్రహ్మణ్యం హత్య విషయంలో ఎమ్మెల్సీ అనంతబాబు కేసుపై చర్యలు తీసుకోవాలని కోరారు. మృతిచెందిన డాక్టర్ సుధాకర్ విషయంలో కూడా అవసరమైన న్యాయం చేస్తామన్నారు. వేధింపులతో స్టేషన్‌కు వచ్చే బాధితులకు అట్రాసిటీ కేసులు పెట్టకుండా నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. కర్నూలు, నంద్యాలలో ఎక్కువగా అట్రాసిటీ కేసులు వస్తున్నాయని తెలిపారు.

# హజ్ యాత్రికులకు శుభవార్త

- **విజయవాడలోనే ఎంబార్కేషన్ కేంద్రం**
- **కూటమి ప్రభుత్వం వినతితో కేంద్రం నిర్ణయం**
- **విజయవాడ నుంచి వెళ్లే వారికి రూ.లక్ష సాయం**
- **హజ్- 2026కు పకడ్బందీగా ప్రభుత్వం ఏర్పాట్లు**
- **న్యాయ, మైనారిటీ సంక్షేమ మంత్రి ఫరూక్ వెల్లడి**



అమరావతి (చైతన్యరథం): ఏపీ నుంచి హజ్ యాత్ర -2026 వెళ్లే యాత్రికుల కోసం విజయవాడలో ఎంబార్కేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ వెల్లడించారు. ఈ మేరకు బుధవారం అమరావతిలో మంత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. సీఎం చంద్రబాబు నేతృ త్వంలోని విజయవాడలో ఎంబార్కేషన్ సెంటర్ ఆవశ్యకతను వివరిస్తూ కేంద్ర మైనారిటీ మంత్రిత్వ శాఖ మంత్రి కిరణ్ రిజిజుకు విన్నవించారు. రాష్ట్ర ప్రభుత్వ వినతిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఎంబార్కేషన్ కేంద్రం ఏర్పాటు కు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. దేశ వ్యాప్తంగా హజ్ యాత్రికుల కోసం 17 ఎంబార్కేషన్ కేంద్రాలు ఉన్నాయని, అదనంగా విజయవాడలో కేంద్రాన్ని ఏర్పాటు చేస్తు న్నట్లు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఏపీకి చెందిన హజ్ యాత్రికులు హైదరాబాద్, బెంగళూరు తదితర ఎంబార్కేషన్ కేంద్రాల నుంచి హజ్‌కు వెళ్లడం జరుగుతోందని, ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా అక్కడికి వెళ్లి, ఆయా రాష్ట్ర ప్రభుత్వాల సహకారం, సమన్వయంతో ఏర్పాట్లు చేయడం జరుగుతున్నదని వెల్లడించారు. మన రాష్ట్ర యాత్రికులు విజయవాడను ఎన్నుకుంటే ఇక్కడ ప్రభుత్వం వసతులు, సేవల ఏర్పాట్లు మరింత చక్కగా చేయడానికి వీలవుతుందని తెలిపారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి వెళ్లే ప్రయాణికులకు విమాన చార్జీల అదనపు భారం రూ.68,000 దాకా పడుతుందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని విజయవాడ కేంద్రం నుంచి వెళ్లే యాత్రికులకు కూటమి ప్రభుత్వం రూ. లక్ష మొత్తాన్ని రాయితీగా అందిస్తుందని తెలిపారు. హజ్ -2026 కు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందని, రాష్ట్రం నుంచి వెళ్లే యాత్రికులందరూ విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి వెళ్లేందుకు మొదటి ప్రాధాన్యతగా ఎంచుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# హజ్ యాత్రీకులకు ప్రయాణం సులువు

**ఎంబార్కేషన్ కేంద్రం అభినందనీయం - వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ కృతజ్ఞతలు**




విజయవాడ (చైతన్యరథం): గన్నవరం విమానాశ్రయ ఎంబార్కేషన్ పాయింట్‌ను పునరుద్ధరించాలని కోరుతూ కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజుకు సీఎం చంద్రబాబు రాసిన లేఖకు స్పందిస్తూ ఆ శాఖ మంత్రి విజయవాడను హజ్ ఎంబార్కే షన్ పాయింట్‌గా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఏపీ వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్, హజ్ కమిటీ సభ్యులు అబ్దుల్ అజీజ్ హర్షం వ్యక్తం చేశారు. విజయవాడను తిరిగి ఎంబార్కేషన్ పాయింట్‌గా చేర్చడం ముస్లిం యాత్రికులకు పెద్ద ఊరట అని తెలిపారు. ముస్లిం సోదరులు ఇకపై హజ్ యాత్ర కోసం వేరే రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడ నుంచే హజ్ యాత్ర ప్రారంభించ వచ్చని తెలిపారు. ఈ నిర్ణయంతో ప్రయాణ శ్రమ తగ్గుతుందని తెలిపారు. భవిష్యత్తులో విజయవాడ హజ్ ఎంబార్కేషన్ పాయింట్ వద్ద మరిన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఏపీ హజ్ కమిటీ కృషి చేస్తుందని పేర్కొన్నారు. విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ పునరుద్ధరణకు కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్, ముఖ్యంగా కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

# వైసీపీ నేతల అండతో భూకబ్జా యత్నం

**వడ్లమూడికి చెందిన బాధితురాలి ఫిర్యాదు - అర్జీలు స్వీకరించిన ప్రతిభాభారతి**

మంగళగిరి(చైతన్యరథం): తనపై, తన కొడుకుపై కోడలు వైసీపీ నాయకుల అండతో అక్రమ కేసులు పెట్టి 13 ఎకరాల భూమిని కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తున్నారని గుంటూరు జిల్లా వడ్లమూడి గ్రామానికి చెందిన పుట్టా లక్ష్మి ఫిర్యాదు చేసింది. వారి అన్యాయాన్ని ప్రశ్నించినందుకు అక్రమ కేసులు పెట్టి చంపేస్తామని బెదిరిస్తున్నారని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ప్రజావినతుల్లో వినతిపత్రం అందజేసింది. మాజీ మంత్రి కావలి ప్రతిభాభారతి, శాలివాహన వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ఈశ్వర్ కుమార్ అర్జీలు స్వీకరించారు. ఒరిజినల్ డాక్యుమెంట్ కోర్టులో ఉండగా తప్పుడు వీలునామాలు సృష్టించి తప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకో వాలని కొంతమంది వ్యక్తులు ప్రయత్నం చేస్తున్నారని బాపట్ల జిల్లా భీమావారి పాలెంకు చెందిన శనపల్లి సుభాషిణి ఫిర్యాదు చేసింది. వారి అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసే విధంగా అధికారులకు అదేశాలు జారీ చేయాలని కోరారు.



# 2న రైతుల ఖాతాల్లో రూ.3,156 కోట్లు జమ

- అన్నదాతలకు ఉచిత బీమా పథకం
- రైతులను జగన్‌రెడ్డి మొసలికన్నీరు
- మూడేళ్లు బీమా ప్రీమియం ఎగ్గొట్టాడు
- పులివెందుల రిజర్వాయర్ నీటిని
- బంధువుల కంపెనీలకు మళ్లించాడు
- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి (చైతన్యరథం): సూపర్ సిక్స్‌లో భాగమైన అన్నదాత సుఖీభవ పథకాన్ని ఆగస్టు 2న తొలివిడతగా కూటమి ప్రభుత్వం రూ.2,325 కోట్లు, పీఎం కిసాన్ కింద కేంద్రం ఇచ్చే రూ. 831.60 కోట్లు.. మొత్తం కలిపి రూ.3,156 కోట్లు రాష్ట్రవ్యాప్తం గా 46.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమచేస్తుందని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చెప్పారు. రైతు ఉద్ధారకుడిని అని చెప్పుకునే జగన్‌రెడ్డి గత ఐదేళ్ల పాలనలో రైతులకు చెల్లించాల్సిన బీమాను మూడేళ్ల పాటు నయా పైసా చెల్లించకుండా ఎగ్గొట్టాడు..ఈ విషయం పార్లమెంటు సాక్షిగా వెల్లడైందని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. జగన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు మూడేళ్ల పాటు రైతులకు కేంద్రం ఇచ్చే ఫసల్ బీమా యోజన సొమ్ము ఇవ్వకపోవ డంతో రైతులు ఇబ్బందుల పాలయ్యారని తెలిపారు. అంతేకాక రాష్ట్ర వాటా ఇచ్చినా ఇవ్వకపోయినా కేంద్ర ప్రభుత్వం తన వాటా ను జమ చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులు ఇవ్వడంలో ఆలస్యం చేస్తే దానిపై 12 శాతం వడ్డీ వసూలు చేసి రైతుల ఖాతాలో జమ చేయాల్సి ఉంది.. కానీ ఒక్క పైసా కూడా జగన్‌రెడ్డి ప్రభుత్వం జమ చేయలేదని మండిప డ్డారు. రైతులపై వల్లమాలిన ప్రేమ ఉన్నట్లు మొసలి కన్నీరు కారుస్తూ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ రెడ్డి 2019 ఖరీఫ్‌లో పంటల బీమా కింద రైతులతో ఒక్క రూపాయి ప్రీమియం కట్టించింది. అయితే ఆ ఏడాది రబీ సీజన్‌లో ఈ పథకాన్ని జగన్ సర్కార్ గాలికొదిలేసింది. అలాగే 2020, 2021లో రెండు సీజన్లలోనూ అసలు బీమా యోజన పథకాన్నే పూర్తిగా వదిలేశారు. మళ్లీ 2022-2023 రబీ, 2023 ఖరీఫ్, 2023-24 రబీలో ఉచిత పంటల బీమా ఊసే ఎత్తలేదు. దీంతో మూడు పంటల బీమా సొమ్ము రైతులకు ఇవ్వకుండా రైతుల జీవితాలతో చెలగాట మాడాడు.. అంతేకాదు... ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టకుండానే కట్టినట్లుగా అసెంబ్లీలో అబద్ధమాడారు. అప్పుడు చంద్రబాబు పోడియం వద్ద నేలపై కూర్చొని నిరసన తెలపడంతో అదేరోజు రాత్రి రూ.590 కోట్లు ప్రీమియం కోసం జీవో తూతూ మంత్రంగా విడుదల చేశారని తెలిపారు. పులివెందులలో నిర్మించిన సర్వారా య రిజర్వాయర్ నుంచి కనీసం ఒక్క రైతు పొలానికి కూడా నీరు అందించకుండా రైతును నిలువుగా ముంచి తనకు సొంత ప్రయో జనాలకు భారతీ సిమెంట్‌కు, మేనమామ చీనీ తోటలకు నీరు అందించి తన పబ్బం గడుపుకున్నారన్నారు. జగన్ రైతులకు చేసిన ద్రోహాన్ని సాక్షాత్తూ కేంద్ర వ్యవసాయ మంత్రే పార్లమెంటు సాక్షిగా చెప్పారంటే ఏ విధంగా రాష్ట్రాన్ని, రైతులను దోచుకున్నాడో ప్రజలకు అర్థమవుతుందని మండిపడ్డా రు. ఏపీలో ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన, ఆర్‌డబ్ల్యూబీసీ ఐఎస్ కింద 2020-21 నుంచి 2024-25 మధ్యకాలంలో రూ.3,138.80 కోట్ల క్లెయిమ్ లు రాగా అందులో చెల్లించలేదు. ఇంకా రూ.2,592.07 కోట్ల విలువైన క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నాయి. సబ్సిడీ, రైతుల ప్రీమియంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం తన వాటా చెల్లించకపోవడమే ఇందుకు కారణం. జగన్‌రెడ్డి పాలనలో వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేస్తూ గంజాయి సాగుకు ప్రోత్సాహం ఇచ్చారు. జగన్‌రెడ్డి పాలన గంజాయి గ్యాంగులకు అండగా నిలిచిన పాలన అని ప్రజలు ఎప్పుడో తేల్చేశారు. కూటమి ప్రభుత్వం 2024 ఖరీఫ్‌లో గత టీడీపీలో అమలులో ఉన్న ఉచిత బీమానే వర్తింప జేస్తుంది.. పంటల బీమాపై కమిటీ వేసి 2024-25 రబీ సీజన్‌కు రైతులు తమ వాటా ప్రీమియం చెల్లిస్తే బీమా అమలు చేస్తామని తెలిపారు.

# ఏ మొఖం పెట్టుకుని నెల్లూరు వస్తున్నారు?

- అందగాళ్లను పలకరించడానికా?
- నేరాలు చేసిన కాకాణి కోసమేనా?
- ఆయన బండారం మొత్తం బయటపెడతా
- టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): ఏ ముఖం పెట్టుకుని నెల్లూరు వస్తున్నా రు..ఇంటర్నేషనల్ లిక్కర్ స్కామ్ నిందితులకు ముఖం చాటేసి నెల్లూరు అందగాళ్లను పలకరించడానికి వస్తున్నారా? విజయవాడ జైలుకు వెళితే లిక్కర్ కేసు నిందితులు, వారి కుటుం బసభ్యులు నిలదీస్తారని భయపడుతున్నారా? అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రశ్నించారు. మీ అత్యాశ కారణంగా జైలుకు వెళ్లిన వారిని కనీసం పలకరించకపోవడం అన్యాయం కాదా? కాకాణి అండ్ బ్యాచ్ చేసిన అరాచకాల బం డారాన్ని ఎల్లుండి బయటపెడతామని తెలిపారు. ఘోరాలు-నేరాలు చేసిన కాకాణిని చూసేందుకు వస్తున్నారా? కాకాణి కక్షపూరిత రాజకీయాలతో అకారణంగా జైలుకు వెళ్లిన వారిని ఎవరు పరామర్శిస్తారు? అని ప్రశ్నించారు. నాడు సీఎంగా జగన్ రెడ్డి ఏ రోజైనా కాకాణి దురాగతాలను ప్రశ్నించారా? అని ధ్వజ మెత్తారు. దుర్మార్గులు చేసిన కాకాణిని మందలించకపోగా జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తారా? అరాచకాలు చేసిన కాకాణిని, ఒక మహిళా ఎమ్మెల్యే గురించి నీచంగా మాట్లాడిన ప్రసన్నకుమార్ రెడ్డిని పరామర్శించడానికి వస్తున్నారని మండిపడ్డారు. గతంలో చాలా దుర్మార్గంగా మాట్లాడిన వల్లభనేని వంశీని సైతం పరా మర్శించి వచ్చారు. జాతీయ స్థాయిలో సంచలనం సృష్టిస్తున్న ఏపీ లిక్కర్ స్కామ్‌లో ఇప్పటివరకు 12 మంది అరెస్ట్ అయ్యారు. వీళ్లం దరూ జైలుకు పోవడానికి కారణం ఎవరు జగన్‌రెడ్డి కాదా? మొన్న మిథున్ రెడ్డి కంపెనీలో రూ.5 కోట్ల లావాదేవీలు, నిన్న శంషాబాద్ సమీపంలోని ఓ ఫామ్ హౌస్‌లో 12 పెట్టెల్లో రూ.11 కోట్లు బయటపడ్డాయి. దుబాయ్ కేంద్రంగా నేషనల్, ఇంటర్నేష నల్ స్థాయిలో రూటింగ్ జరిగింది. ఇన్ని ఘనకార్యాలు చేసి ఈ రోజు జైలులో ఉన్న వారందరినీ జగన్‌రెడ్డి ఇంకా ఎందుకు పరామర్శించలేదు? రూ.3700 కోట్లు దోపిడీకి బాస్ ఎవరు? దోచిన డబ్బంతా ఏ ప్యాలెస్‌లో పెట్టారు.. తాడేపల్లిలో దాచారా.. పులివెందులలో భద్రపరిచారా..లేక ఇడుపులపాయలో భద్రంగా పెట్టారా అని ప్రశ్నించారు. ఇన్ని పాపాలు చేసి ఇప్పుడు తగుదున మ్మా అంటూ పరామర్శల పేరుతో రాజకీయాలు చేస్తారా? అంటూ ధ్వజమెత్తారు. రాజకీయ చైతన్యానికి మారుపేరైన నెల్లూరు జిల్లాలో చెత్త రాజకీయాలు చేసి భ్రష్టుపట్టించిన ఘనత వైసీపీ నాయకు లదేనని మండిపడ్డారు.

# మెట్రో రైలుకు ప్రత్యామ్నాయ స్థలం

**- ఎండీని కలిసిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా సూచన**



విశాఖపట్టణం, (చైతన్యరథం): విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు భూసేకరణలో ప్రజల సమస్యలు ఎదురుకాకుండా చూడాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సూచించారు. మంగళవారం మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ ఎన్పీ రామకృష్ణా రెడ్డిని కలిశారు. గత పదేళ్లలో మారిన పరిస్థితులకు అనుగుణంగా ప్రస్తుత అలైన్‌మెంట్‌ను పునఃసమీక్షించాలని గాజువాక బిల్డింగ్ అసోసియేషన్, ప్రజలు, వ్యాపారస్తులు తరచూ తమకు భూములపై వస్తున్న ఇబ్బందుల గురించి చెప్పడంతో ఆయన స్పందించి ఎండీని కలిశారు. 2015లో రూపొందించిన మెట్రో అలైన్‌మెంట్ ఇప్పుడు ఫీజిబుల్ కాకపోవచ్చని, ప్రజలకు, వ్యాపారులకు, ప్రభుత్వ నిధులకు ఇబ్బంది తలెత్తకుండా తాజా పరిస్థితులను పరిశీలించి మళ్లీ కమిటీ ద్వారా ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని సూచించారు. దీనిపై ఎండీ శ్రీ రామకృష్ణ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఎవరికీ ఇబ్బంది తలెత్తకుండా, తగిన పరిశీలన అనంతరం కొత్త కమిటీ ఏర్పాటు చేసి తిరిగి స్థల సమీక్ష చేస్తామని హామీ ఇచ్చారు. ఇక ప్రాజెక్టు తాజా పురోగతిని పరిశీలిస్తే ఫేజ్1కు సంబంధించి 46.23 కిలోమీటర్ల పొడవుతో 42 మెట్రో స్టేషన్లతో కూడిన సవరించిన డీపీఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆమోదించింది.

# ఇక ఇంటివద్దే రోగ నిర్ధారణ

- ఆగస్టు నుంచి ప్రజలందరికీ ఆరోగ్య పరీక్షలు
- 47 రోగనిర్ధారణ పరీక్షలతో హెల్త్ ప్రొఫైల్ లక్ష్యం
- 104 సేవలు ఇక 'సంజీవని'గా పునఃరూపకల్పన
- పైలెట్ ప్రాజెక్టు విజయంతో రాష్ట్రానికి విస్తరణ




అమరావతి (చైతన్య రథం): హెల్త్, వెల్త్, హ్యాపీ ఏపీ ఆవిష్కరణ దిశగా అడుగులేస్తోన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం -ప్రజారోగ్యం విషయంలో వినూత్న విధానాన్ని అమలు చేయనుంది. రాష్ట్రంలోని ప్రతి పౌరుడి 'హెల్త్ ప్రొఫైల్'ను రూపొందించే లక్ష్యంతో దేశంలోనే తొలిసారిగా ఓ కొత్త పథకానికి ఆగస్టునుంచి శ్రీకారం చుడుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొబైల్ యూనిట్ల ద్వారా నివాసితుల ఇంటివద్దకే 47 రోగనిర్ధారణ పరీక్షలను అందించడమే ఈ పథకం ప్రత్యేకత. దేశంలోనే తొలిసారి ఈ విధానంపై నిర్వహించిన పైలెట్ ప్రాజెక్టు విజయంతో.. ఆగస్టు నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు రంగం సిద్ధం చేసింది. సహేతుక విధానంలో వ్యాధి నిర్ధష్ట పరీక్షలను పూర్తిచేసి.. రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిస్థితిపై సమగ్ర సమాచారాన్ని ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్‌లుగా పొందుపర్చాలన్నది ప్రభుత్వ ఆలోచన. ఇందుకు 104 వాహనాలను 'సంజీవని'గా పునఃరూపకల్పన చేయనుంది. ఒక్కో సంజీవని వాహనం ద్వారా ప్రతిరోజూ 35 మందికి స్క్రీనింగ్ టెస్టులు పూర్తి చేయనున్నారు. ఈ మొబైల్ మెడికల్ యూనిట్ సేవల కింద నివాసితులకు ఇంటి వద్దే 47 రోగనిర్ధారణ పరీక్షలను నిర్వహిస్తారు. ఇలా సేకరించిన డేటా ప్రస్తుత, భవిష్యత్తు వ్యాధుల భారాలను అంచనా వేయడంలో సహాయపడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన ఆరోగ్య పథకాలను అమలు చేయడానికీ అవకాశం కలుగుతుంది. దేశంలోనే వినూత్నంగా చేపట్టబోయే ప్రజారోగ్య భద్రతా విధానం ఆసక్తి రేకెత్తిస్తోంది.

## ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు

**- మంత్రి సత్యకుమార్ యాదవ్**

అమరావతి (చైతన్యరథం): బహుళ ప్రయోజనకరమైన 'నైసార్' ఉపగ్రహాన్ని విజయవంతంగా అంతరిక్ష కక్ష్యలోకి ప్రవేశపెట్టిన 'ఇస్రో' బృందానికి వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందనలు తెలిపారు. అమెరికా అంతరిక్ష సంస్థ 'నాసా'తో కలిసి రూ.11,000 కోట్లకు పైగా వ్యయంతో 'నైసార్' ఉపగ్ర హాన్ని నిర్మించి ఇస్రో తమ దేశీయ జీఎస్ఎల్వీ-ఎఫ్ 16 రాకెట్ ద్వారా బుధవారంనాడు సూర్య అనువర్తన కక్ష్యలోకి ప్రవేశపె ట్టింది. ఈ విజయంతో అంతరిక్ష రంగంలో భారత్ మరో ముందడుగు వేసిందని మంత్రి తెలిపారు. భూమండలాన్ని నిశితంగా పరిశీలించి పలు మార్పుల్ని ముందుగానే అంచనా వేయడానికి 'నైసార్' ఉపయో గపడుతుందని మంత్రి అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అంతరిక్షరంగంలో అతి వేగంగా ముందుకు సాగుతున్నందుకు మంత్రి ఆనందాన్ని వ్యక్తం చేశారు.

చైతన్యరథం

# సీమలో పరిశ్రమలతో ఉద్యోగాలు

## విద్యుత్, సోలార్ ప్రాజెక్టులకు కృషి: మంత్రి కొలుసు పార్థసారథి



అనంతపురం (చైతన్యరథం): చాపిరి గ్రామంలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ చాపిరి గ్రామానికి వచ్చినప్పుడు ప్రజలు చూపిన ఆదరణకు ధన్యవాదాలు తెలిపారు. హెచ్ ఎల్సీ 2400 క్యూసెక్కుల నీరు ప్రవహించవలసి ఉంటే రూ.35 కోట్ల ఖర్చు చేసి మరమ్మతులు చేపట్టి 2,000 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా చర్యలు చేపట్టాం.. దీనిని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. హంద్రీనీవా సుజల ప్రవంతికి రూ.3,800 కోట్ల ఖర్చు తో కాలువ వెడల్పు చేసి నీరు అందేలా చర్యలు చేపట్టడం జరిగింది. గత ప్రభుత్వం చిల్లి గవ్వ కూడా ఖర్చు పెట్టలేదు. బీటీపీ కాలువ పనులు పునఃప్రారంభోత్సవం చేసి ఎమ్మెల్యే సొంత నిధు లతో పనులు చేపట్టారు. ఎగువ పెన్నా గేట్ల మరమ్మతులు చేశాం. పవన విద్యుత్, సౌర విద్యుత్‌ను ప్రోత్సహించే విధంగా పలు రాయితీలు అందిస్తూ సీమలో పరిశ్రమలు, సోలార్, విండ్ మిల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. కొత్త పరిశ్రమలు ఏర్పాటుకు గత ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. చంద్రబాబు, లోకేష్ నిరంతరం శ్రమిస్తూ భరోసా కల్పిస్తూ నూతన పరిశ్రమ ల స్థాపనకు కృషి చేస్తున్నారని తెలిపారు.

***వాల్మీకి మహర్షికి నివాళులు***

కళ్యాణదుర్గం నియోజకవర్గం కేంద్రంలోని వాల్మీకి సర్కిల్‌లో వాల్మీకి మహర్షి విగ్రహానికి మంత్రి కొలుసు పార్థసారధి, స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ తదితరులతో కలిసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్‌సీ ట్రస్ట్ ఆర్థిక సహకారంతో సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా రూ.50 లక్షల నిధులతో ఏర్పాటు చేయ నున్న వాల్మీకి సర్కిల్, బస్టాప్ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు.

## పెట్టుబడుల కోసం ప్రోత్సాహకాలిస్తే తప్పేంటి?

**టీసీఎస్‌కు ప్రభుత్వ భూమి కేటాయింపుపై హైకోర్టు వ్యాఖ్య**




అమరావతి (చైతన్య రథం): పెట్టుబడులు రాబట్టేందుకు సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తే తప్పేంటని ఏపీ హైకోర్టు ప్రశ్నించింది. కంపెనీల రాకతో రాష్ట్రానికి ఎంత ప్రయోజనం కలుగుతుందో చూడాలని కూడా సూచించింది. విశాఖలో టీసీఎస్‌కు భూ కేటాయింపును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం బుధవారం విచారణ చేపట్టింది. "రాష్ట్రాభివృద్ధి ప్రారంభ దశలో ఉంది. టీసీఎస్‌ను ఆకర్షించేందుకు నామమాత్రపు ధరతో ప్రభుత్వ భూమిని కేటాయించి ఉండొచ్చు. ఎంత రేటుతో కేటాయిస్తున్నారనేది కాదు.. ఆ సంస్థ రాకతో రాష్ట్రానికి ఎంత ప్రయోజనం కలుగుతుందో చూడాలి. టీసీఎస్ రూ.1370 కోట్ల పెట్టుబడితో 12వేల ఉద్యోగాలు కల్పిస్తామని చెబుతోంది. ఐటీ వృద్ధితో హైదరాబాద్, బెంగళూరు ఎలా ఉన్నాయో చూస్తున్నాం కదా" అని హైకోర్టు వ్యాఖ్యానించింది. లీజు పద్ధతిలోనే టీసీఎస్‌కు 21.16 ఎకరాలను భూమిని కేటాయిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్జీపీ) హైకోర్టుకు తెలిపారు. భూమిని విక్రయిస్తున్నామన్న పిటిషనర్ వాదనలో వాస్తవం లేదన్నారు. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. భూ కేటాయింపులు తుది ఉత్తర్వులకు లోబడి ఉంటాయని.. ఈ దశలో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది.

## సీఐడీ మాజీ చీఫ్ ముందస్తు బెయిల్‌పై సుప్రీంకోర్టులో విచారణ



ఢిల్లీ (చైతన్య రథం): ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ ముందస్తు బెయిల్ రద్దుపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. సంజయ్ తరపు న్యాయవాది కపిల్ సిబల్ గైర్హాజరుపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. సంజయ్‌కు ముందస్తు బెయిల్ ఇస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఈనెల 23న విచారణ సందర్భంగా జస్టిస్ అమానుల్లా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టి ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ముందస్తు బెయిల్ దశలోనే ట్రయల్‌ను పూర్తి చేసినట్టుందని వ్యాఖ్యానించింది. మరోవైపు కపిల్ సిబల్ రానందున విచారణను వాయిదా వేయాలని సంజయ్ తరపు జూనియర్ లాయర్ కోరారు. గతంలోనూ ఇలాగే జరిగిందని ఏపీ ప్రభుత్వం తరపున అదనపు సొలిసిటర్ జనరల్ రాజు ధర్మాసనం దృష్టికి తెచ్చారు. కేసు విచారణలో తీవ్ర జాప్యం కోసం ప్రయత్నిస్తున్నారన్నారు. కపిల్ సిబల్ గురువారం వాదనలకు హాజరు కావాలని, లేదంటే ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని ధర్మాసనం సూచించింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.

## ప్రభుత్వ గుర్తింపు కార్డు చాలు!

**మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై ఆర్టీసీ చైర్మన్**



గుంటూరు (చైతన్య రథం): రాష్ట్ర మహిళల జీవితాల్లో మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు ఉచిత బస్సు పథకానికి శ్రీకారం చుడుతున్నారని ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఏదో ఒక ఐడీ కార్డుతో మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని అన్నారు. గుంటూరులోని ఎన్టీఆర్ బస్ స్టేషన్‌లో 'మహిళలకు ఉచిత బస్సు' పథకం సన్నద్ధతపై ఆర్టీసీ ఎండీ ద్వారక తిరుమలరావుతో కలిసి కొనకళ్ల నారాయణ సమీక్ష నిర్వహించారు. ఈ పథకంలో ఎదురయ్యే సవాళ్లు, సమస్యలు, సన్నద్ధతపై డిపో మేనేజర్లకు దిశా నిర్దేశం చేశారు. ఆగస్టు 15నుంచి అందుబాటులోకి వచ్చే ఉచిత బస్సు సర్వీసు ద్వారా మహిళలు రాష్ట్రంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చని ఎండీ ద్వారక తిరుమలరావు అన్నారు. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్‌తో పాటు నగరాల్లోని మెట్రో ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ సర్వీసుల్లో కూడా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని పేర్కొన్నారు. వచ్చే క్యాబినెట్ సమావేశం అనంతరం దీనిపై అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉందని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ స్పష్టం చేశారు.

## ఏడు నగరాల్లో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్

**అనుమతించిన ఏపీ సర్కారు**

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలోని ఏడు నగరాల్లో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ల ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం అనుమతినిచ్చింది. పట్టణాల్లోని స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు, వీధి వ్యాపారులు దీనిద్వారా లబ్ధి పొందనున్నారు. ఇటీవల శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మైపాడు రోడ్డులో ప్రయోగాత్మకంగా 'స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్' ఏర్పాటు చేశారు. దీనికి మంచి స్పందన రావడంతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని ప్రభుత్వం తాజాగా అనుమతులు జారీ చేసింది. మెప్మా ద్వారా 7 పట్టణ ప్రాంతాల్లో ఏర్పాటుకు అనుమతులిచ్చింది. అనంతపురం, కర్నూలు, తాడేపల్లి -మంగళగిరి, ఒంగోలు, శ్రీకాకుళం, విజయవాడ, వైఎస్సార్ కడప మున్సిపల్ కార్పొరేషన్లలో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్లు ఏర్పాటు కానున్నాయి. మున్సిపాలిటీలు, బ్యాంకుల ద్వారా లబ్ధిదారులకు రుణాలు ఇప్పించను న్నారు. గరిష్టంగా 200 వరకు దుకాణాలను ఏర్పాటు చేసి పొదుపు మహిళలకు కేటాయించనున్నారు.

## పీఎం సూర్యఘర్ పనులు వేగవంతం చేయండి: గొట్టిపాటి



భీమవరం (చైతన్య రథం): పీఎం సూర్యఘర్ పనులు వేగవంతం చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. పనుల వేగవంతంపై బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ఏలూరు జిల్లా భీమవరంలో విద్యుత్ శాఖ అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఆర్డీఎస్ఎస్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రాభివృద్ధిపై దృష్టి సారించినట్టు మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.

## శ్రీవారి భక్తులకు శుభవార్త

- **ఇకపై ఏ రోజుకారోజు శ్రీవాణి దర్శనం**
- **రేపటి నుంచి ప్రయోగాత్మకంగా అమలు**
- **టీటీడీ అదనపు ఈవో వెంకయ్యచౌదరి**



తిరుమల (చైతన్యరథం): తిరుమలలో ఆగస్టు 1 నుంచి 15వ తేదీ వరకు శ్రీవారి భక్తులకు ఏ రోజుకారోజు శ్రీవాణి దర్శన భాగ్యం కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నూతన విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు. శ్రీవాణి దర్శన టికెట్లు ఆఫ్‌లైన్‌లో పొంది శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం వారి దర్శన సమయాల్లో మార్పులు చేస్తున్నట్లు టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుమలలోని గోకులం సమావేశ మందిరంలో ఆయన శ్రీవాణి దర్శనాలపై బుధవారం సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం అమలవుతున్న విధానం వల్ల సదరు శ్రీవాణి టికెట్ దర్శనం కోసం భక్తులకు సుమారుగా మూడురోజుల సమయం పట్టేది. వారి సౌకర్యార్థం ఏ రోజు కారోజు టికెట్ జారీ, దర్శనం కల్పిస్తూ ప్రయోగాత్మకంగా ఆగస్టు 1 నుంచి 15 వరకు టీటీడీ అమలు చేయనుంది. తిరుమలలో ఉదయం 10 గంటల నుంచి మొదట వచ్చిన వారికి మొదటి ప్రాతిపదికన టికెట్లు జారీ చేస్తారు. టికెట్లను పొందిన శ్రీవాణి భక్తులకు తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 వద్ద అదేరోజు సాయంత్రం 4.30 గంటలకు రిపోర్టింగ్ సమయం ఉంటుంది. రేణిగుంట విమానాశ్రయంలో ఉదయం 7 గంటల నుంచి దర్శన టికెట్లు కోటా ఉన్నంత వరకు జారీ చేస్తారు. యథా విధిగా తిరుమలలో ఆఫ్‌లైన్ ద్వారా 800 టికెట్లు, రేణిగుంట విమానాశ్రయంలో 200 టికెట్లు జారీ చేస్తారు. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్ ద్వారా అక్టోబర్ 31 వరకు ఆన్‌లైన్‌లో శ్రీవాణి టికెట్లను పొందిన భక్తులకు యథావిధిగా ఉదయం 10 గంటలకే దర్శనానికి అనుమతి ఇస్తారు. నవంబర్ 1 నుంచి శ్రీవాణి టికెట్లను ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ టికెట్లు పొందిన భక్తులు సాయంత్రం 4:30 గంటలకు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ 1 ద్వారా శ్రీవారి దర్శనానికి అనుమతిస్తారు. భక్తులు ముందుగా కౌంటర్ల వద్దకు చేరుకుని తాము ఇబ్బంది పడకుండా ఉదయం 10 గంటలకు మాత్రమే తిరుమలలోని శ్రీవాణి టికెట్ జారీ చేయు ప్రదేశం వద్దకు చేరుకోవాలని అదనపు ఈవో వెంకయ్యచౌదరి సూచించారు. ఈ నూతన విధానంతో భక్తులు శీఘ్రంగా అనగా వచ్చిన రోజునే దర్శనం చేసుకునే వెసులుబాటు ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవోలు లోకనాథం, వెంకటయ్య, ట్రాన్స్‌పోర్ట్ ఐటీ జీఎం శేషారెడ్డి, వీజీవోలు రామ్‌కుమార్, సురేంద్ర, ఐటీ డిప్యూటీ జీఎం వెంకటేశ్వర్లునాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆగస్టులో తిరుమలలో విశేష పర్వదినాలు

తిరుమల (చైతన్యరథం): తిరుమల శ్రీవారి ఆలయంలో ఆగస్టు నెలలో జరగనున్న విశేష పర్వదినాల వివరాలు ఇలా ఉన్నాయి. ఆగస్టు 2న మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ వర్ధంతి, 4న తిరుమల శ్రీవారి పవిత్రోత్సవాలకు అంకురార్పణ, 5న పవిత్రోత్సవాలు ప్రారంభం, 7న పవిత్రోత్సవాల ముగింపు కార్యక్రమాలు, 8న శ్రీ ఆళవందారుల వర్ష తిరు నక్షత్రం, 9న శ్రావణ పౌర్ణమి గరు డసేవ, 10న మలయప్ప స్వామి వారు విఖనసా చార్యుల సన్నిధికి వేంచేపు, 16న గోకులాష్టమి ఆస్థానం, 17న తిరుమల శ్రీవారి సన్నిధిన శిక్యోత్సవం, 25న బలరామ జయంతి, వరాహ జయంతి కార్యక్రమాలు జరగనున్నాయి.

# గ్రామగ్రామాన సుపరిపాలనలో తొలిఅడుగు



పమిడిముక్కలలో తొలి అడుగు కార్యక్రమం చేపడుతున్న ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా



మైలవరం నియోజకవర్గంలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ శ్రేణులు



కంకిపాడులో కరపత్రాలు పంపిణీ చేసి అవగాహన కల్పిస్తున్న కార్యకర్తలు



యర్రగొండపాలెంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న గూడూరి ఎరిక్షన్‌బాబు



కొవ్వూరులో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తొలి అడుగు కార్యక్రమం



విజయవాడ నగరంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నేతలు



అనంతపురంలో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి కొలుసు పార్థసారథి



విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో పర్యటిస్తున్న టీడీపీ శ్రేణులు



విజయవాడ తూర్పులో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్న గద్దె



మైలవరం నియోజకవర్గంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వసంత



నందిగామలో పర్యటిస్తున్న నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



వత్సవాయి మండలం కన్నెవీడు మండలంలో టీడీపీ శ్రేణుల ప్రచారం



బొబ్బర్లంక గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ కార్యకర్తలు



పెదకూరపాడులో ఇంటింటి ప్రచారం చేపడుతున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



సర్వేపల్లి గిరిజన ప్రాంతాల్లోని ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న సోమిరెడ్డి



కొవ్వూరు నియోజకవర్గంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



రౌతులపూడి మండలంలో పర్యటిస్తున్న టీడీపీ శ్రేణులు



కొండపల్లి మండలంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న టీడీపీ నేతలు

## సంక్షేమాభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**● సాలూరులో ఇంటింటి ప్రచారం చేపట్టిన మంత్రి గుమ్మిడి**



సాలూరు (చైతన్యరథం): టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. వైసీపీ పాలనలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు కూటమి ప్రభుత్వం రాకతో ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతున్నారని అన్నారు. బుధవారం సాలూరు మండలం, బూర్జి వలస గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. "ప్రతి గ్రామం అభివృద్ధి బాటలో నడవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని అన్నారు. కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లులా ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆమదాల పరమేష్, సీనియర్ నాయకులు బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది పాలనలోనే రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వం

**● తొలిఅడుగు కార్యక్రమంలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి**



కురుపాం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలంలో కోటిపాం, గుమడ, సీతామాంబపురం గ్రామాల్లో బుధవారం నాడు జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ముందుగా టీడీపీ నాయకులు, గ్రామస్తులు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం టీడీపీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే చేశామని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం. పింఛన్ రూ.1000 పెంచడానికి జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్లు పడితే చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పింఛను రూ.4000 వేలకు పెంచారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చాం, మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నాం. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ కూడా అందజేస్తాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నయవంచనకు నిలువెత్తు సాక్ష్యం వైసీపీ

**● మండిపడ్డ టీడీపీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్**



విశాఖపట్నం (చైతన్యరథం): వైసీపీ ఐదేళ్ల పాలన నయవంచనకు నిలువెత్తు సాక్ష్యమని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ వ్యాఖ్యానించారు. వైసీపీ పాలకులు అధికారాన్ని అడ్డంపెట్టుకొని రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేశారని మండిపడ్డారు. వైసీపీ కమీషన్ల పిచ్చికి, దౌర్జన్యానికి భయపడి రాష్ట్రంలో పరిశ్రమాధిపతులు పరారయ్యారన్నారు. దీంతో యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు లేకుండా పోయాయన్నారు. జగన్‌కు పాలన చేతగాక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. నీటి వనరులకు సరైన ప్రణాళిక లేక రైతులను నష్టాలపాలు చేసారన్నారు. ఇసుక పాలసీని తెచ్చి భవన నిర్మాణకార్మికుల పొట్టకొట్టారన్నారు. వైసీపీ నేతలు ఇసుకను దోపిడీ చేసి కోట్లు కొల్లగొట్టారన్నారు. మద్య నిషేధమని చెప్పి జగన్‌రెడ్డి సొంత బ్రాండ్‌ను ప్రభుత్వమే అమ్మేలా చేసి కోట్లు దండుకున్నారని మండిపడ్డారు. నాసిరకం మద్యం విక్రయించి వేలాది మంది ప్రాణాలు తీశారని, ఆ పాపం నేడు పండిందన్నారు. హైదరాబాద్ కేంద్రంగా వేల కోట్ల రూపాయాలు ముడుపులు జగన్‌కు అందాయనే విషయం నేడు బయటపడిందన్నారు. మద్యం కేసులో జగన్ జైలుకుపోవడం ఖాయమన్నారు. ఐదేళ్ల పాలనలో సంక్షేమం పేరుతో దోచుకున్న జగన్... సామాజిక పెన్షన్లు రూ.2 వేల నుంచి రూ.3 వేలు చేయడానికి ఐదేళ్లు పట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచి రూ.4 వేలు పెన్షన్ అందించడంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత వైసీపీ నాయకులకు లేదన్నారు.

# ఆసుపత్రి నిర్వహణలో మరింత మార్పు తీసుకువస్తా

**● నర్సీపట్నం ప్రభుత్వాసుపత్రికి ఆధునిక అంబులెన్స్‌ను అందించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు**




నర్సీపట్నం (చైతన్యరథం): ప్రభుత్వాసుపత్రికి ఎన్టీపీసీ అందించిన ఆధునిక అంబులెన్స్‌ను మంగళవారం శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించగా, స్పీకర్ ప్రసంగిస్తూ ఆసుపత్రిలో గతంలో కంటే ఇప్పుడు 80 శాతం మెరుగుదల కనిపిస్తోందని, మిగిలిన 20 శాతం కూడా పూర్తిగా మెరుగుపరిచి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. క్లీనింగ్ పట్ల తృప్తికరత లేకపోవడం గమనించామన్నారు. అయితే మిగిలిన అంశాల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. హాస్పిటల్‌కి కావలసిన అవసరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో 16 మంది సెక్యూరిటీ సిబ్బంది ఉన్నా, విధులను సమర్థవంతంగా నిర్వర్తించకపోవడంపై విమర్శలు వస్తున్నాయని, ఈ విషయంలో మార్పు తేవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. వాహనాలు మిస్ కావడమే కొంతవరకు భద్రతా లోపాలకు కారణంగా పేర్కొన్నారు. ఇకపై నిర్వహించే రివ్యూ సమావేశాల్లో ఇలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని సిబ్బందికి స్పష్టం చేశారు. వేడినీటి సౌకర్యం, సెంట్రల్ ఆక్సిజన్ వ్యవస్థ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చికిత్సకు అవసరమైన అత్యాధునిక పరికరాలు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. వీలైనంత త్వరగా వీటిని అందుబాటులోకి తేనున్నామని స్పష్టం చేశారు. సంక్రాంతి నాటికి ఆసుపత్రి భవనాల మరమ్మతులు పూర్తి చేసి, రంగులు వేయాలని అధికారులను ఆదేశించారు. గతంలో మాదిరిగానే ఆసుపత్రికి రాష్ట్రస్థాయి అవార్డులు రావాలంటే వైద్యులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. "ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు నా వంతుగా అన్ని విధాలుగా కృషి చేస్తాను," అని స్పీకర్ పేర్కొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన



నెల్లిమర్ల (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యమని డీసీసీబీ జిల్లా అధ్యక్షుడు, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. కొండవెలగాడ గ్రామంలో మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్‌తో కలిసి ఆయన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు.

# జర్నలిస్టులు ప్రజాహితమే లక్ష్యంగా పనిచేయాలి

**●మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు**



గొల్లపూడి (చైతన్యరథం): జర్నలిస్టులు ఎల్లప్పుడూ ప్రజాహితమే లక్ష్యంగా పనిచేయాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వ్యాఖ్యానించారు. గొల్లపూడి ఎమ్మెల్యే కార్యాలయంలో ఇబ్రహీంపట్నం ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే కృష్ణప్రసాద్‌ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ... సీనియర్ పాత్రికేయులకు ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్‌లో పెద్దపీట వేయడం శుభపరిణామమన్నారు. జర్నలిస్టులకు తాను ఎప్పుడూ అండగా ఉంటానన్నారు. నూతన కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదుని కార్యవర్గ సభ్యులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎం.నాగేశ్వరరావు, నూతన అధ్యక్షుడు పి.గిరి కుమార్, కార్యదర్శి బి.డేవిడ్ రాజు, కోశాధికారి పి.రాంబాబు, ఉపాధ్యక్షుడు ఎన్.సురేష్ గారలను ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు హఫీజ్ ఖాద్రీ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎస్.కె.బాషా, పాల్గొన్నారు.

# వడ్రంగి కార్మికులకు అండగా ఉంటా.. ఆదుకుంటా..

**●ఏ సమస్య వచ్చినా నేరుగా నాకు ఫోన్ చేయండి : రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**

అమలాపురం (చైతన్యరథం): రాష్ట్రంలో కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని, అలాగే వడ్రంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పెంటర్(వడ్రంగి)అసోసియేషన్ 8వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవసభ అమలాపురం వాసర్ల గార్డెన్స్‌లో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ... వడ్రంగి మేస్త్రిలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. ఏ కార్మికుడికి కష్టం వచ్చినా నేరుగా తనకు ఫోన్ చేయవచ్చని నిండు సభలోనే తన ఫోన్ నెంబర్ను కార్మికులకు ఇచ్చారు. వడ్రంగి పని చక్కటి వృత్తి నైపుణ్యంతో కూడుకున్నదని, పనికి తగిన వేతనం, వారి జీవన విధానం మెరుగు పడేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సభకు రాష్ట్రం నలుమూలలనుండి, ఆయా జిల్లాల,మండలాల అధ్యక్షులు హాజరై నూతన అధ్యక్షుడి, కమిటీ కార్యవర్గ సభ్యులును ఎన్నుకొని ప్రమాణస్వీకరాలు చేశారు. రాష్ట్ర కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా తాటికొండ రంగబాబు, ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి, ఉపాధ్యక్షులు గణాల సత్యసాయి ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ దృష్టికి వడ్రంగి కార్మికులు, మేస్త్రులు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలు తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సుభాష్ ప్రభుత్వ పరంగా కార్మికులను అన్ని విధాల ఆదుకుంటామన్నారు. వడ్రంగి మేస్త్రుల అసోసియేషన్ కు ఉమ్మడి జిల్లాలో భవనం ఉండేదని, కోనసీమ జిల్లాలో కూడా కమ్యూనిటీ హాలు మంజూరు చేయాలని కోరటంతో వడ్రంగి అసోసియేషన్ బిల్డింగ్ మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే కార్మికుల విజ్ఞప్తి మేరకు వడ్రంగులకు ప్రత్యేక కార్పొరేషన్ విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు.



# రైతులు వ్యవసాయ ఆధునీకరణ యంత్రాలు అందిపుచ్చుకోవాలి

**●ఆధునిక యంత్రాలతో వ్యవసాయం లాభసాటి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



జగ్గంపేట (చైతన్యరథం): వ్యవసాయాన్ని లాభసాటి చేయాలని దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 80% రాయితీతో రైతులకు డ్రోన్లు అందిస్తోంది ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్‌లో గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన శ్రీరామ కిసాన్ డ్రోన్ సిహెచ్‌సి రైతు గ్రూపుకు డ్రోన్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఏపీలో వ్యవసాయ పెట్టుబడులను తగ్గించడానికి సకాలంలో పురుగు మందులు మరియు సూక్ష్మ ఎరువులను పంటలకు అందించడానికి వ్యవసాయ డ్రోన్ పరికరాలను వినియోగించేలా సబ్సిడీపై వాటిని ప్రభుత్వం సరఫరా చేస్తుందనివాటితో అన్నదాతలు ఎరువులు, పురుగుమందులు పిచికారీ చేసేలా చర్యలు తీసుకుంటోంది. సాగుకు సాంకేతికతను జోడిస్తే ఖర్చులు ఆదా అవుతాయని, సేద్యం లాభసాటిగా మారుతుందని ఈ ఏడాది ప్రభుత్వం జిల్లాల వారీగా పరిమితంగా రైతు గ్రూపులకు డ్రోన్లు అందిస్తుందని అందులో భాగంగా ఈరోజు మల్లేపల్లి గ్రామానికి చెందినశ్రీరామ కిసాన్ సిహెచ్ సి రైతు గ్రూపు అందించామని అన్నదాతలను ప్రోత్సహించడానికి రాష్ట్రానికి 875 యూనిట్లు మంజూరు చేసింది. ఐదుగురు రైతుల గ్రూపును లబ్ధిదారులుగా గుర్తించింది. జిల్లాల వారీగా ఎంపిక పూర్తి చేసి వ్యవసాయ శాఖతో వారికి శిక్షణ ఇప్పించింది. ఈ డ్రోన్లు అందిస్తున్నామని రూ.8 లక్షల రాయితీతో : ఒక్కో యూనిట్ ధర రూ.9.80 లక్షలు. ఇందులో రైతుల వాటా రూ.1.80 లక్షలు. మిగిలిన రూ.8 లక్షలు ప్రభుత్వమే భరిస్తుంది. రైతుల వాటాను బ్యాంకుల ద్వారా రుణమిప్పించి డ్రోన్ కంపెనీలకు చెల్లించేలా చర్యలు తీసుకుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడి శ్రీనివాస్, మండల అధికారి రెడ్ల శ్రీరామ్ మాట్లాడుతూ గండేపల్లి మండలంలో ఇప్పటికే రెండు డ్రోన్లు అందించామని ఇంకా 3 అందుబాటులోకి వస్తున్నాయని ఆసక్తి గల రైతులు మమ్మల్ని సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ లక్ష్మణరావు పాల్గొన్నారు.

# మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం: యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): ఎన్నికల హామీల అమలులో భాగంగా వచ్చే నెల రెండో వారం నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం అంబాపురం, పి.నైనవరం గ్రామాల్లో బుధవారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న యార్లగడ్డ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి కష్ట సుఖాలు తెలుసుకుంటూ ముందుకు సాగిన ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రమంతా ఉచితంగా తిరిగే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాల అమలులో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. పారిశ్రామికంగా గన్నవరం నియోజకవర్గం రాష్ట్రంలోనే ముందంజలో ఉందని తద్వారా నిరుద్యోగ యువతకు మెరుగైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు. మరో రెండేళ్లలో మల్లవల్లి పారిశ్రామికవాడలో పూర్తిస్థాయి పరిశ్రమలు ఏర్పాటు అవుతాయని చెప్పారు. నియోజకవర్గంలోని అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఏడు పదుల వయసులోనూ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రజలందరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు. గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పరంగా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెడతానని నియోజవర్గ ప్రజలందరూ తన సహకరించాలని ఈ సందర్భంగా యార్లగడ్డ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, క్లస్టర్ ఇంచార్జి గుజ్జర్లపూడి బాబూరావు, అంబాపురం గ్రామ సర్పంచి గండికోట సీతయ్య, అంబాపురం గ్రామ టీడీపీ అధ్యక్షులు మండల రాజేష్ బాబు, నయనవరం గ్రామ టీడీపీ అధ్యక్షులు బెజవాడ రామకృష్ణ, చప్పిడి రమేష్, బొనిగే వెంకటేశ్వరరావు, మోతుకూరి వీరబాబు, తడిబోయిన శ్రీనివాసరావు, ఇందుర్తి ఆంజనేయులు, టీడీపీ నాయకులు గొడ్డళ్ల సత్యనారాయణ, సొంగ పుష్పనాదం, బూదుసు మంగమ్మ, పగడాల సాంబశివరావు, కుంభ నాగేశ్వరరావు, పేట్ల అంకమయ్య, పెండ్ర తిరుపతయ్య, టీడీపీ సీనియర్ నాయకులు గూడవల్లి నరసింహారావు, నెక్కంటి శ్రీదేవి, నూతి రామకృష్ణ, దాసరి మహేష్, నభి గాని కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

చైతన్యరథం

# గుడివాడ ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తాం : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. విద్యుత్ సంస్థలను పరిష్కరించేలా కోట్లాది రూపాయల నిధులతో గుడివాడలో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని ప్రజావేదిక కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే రాము సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని అధికారులు ఎమ్మెల్యే రాము వివరించారు. నిర్లక్ష్యానికి తావులేకుండా విద్యుత్ సంస్థలపై స్పందించాలంటూ సమావేశంలో అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ... ప్రజలకు మంచి చేయడమే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వా లక్ష్యమని పేర్కొన్నారు. గుడివాడలో అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. గుడివాడ టిడ్కో కాలనీ నుండి గుడ్లవల్లేరు మండలం కౌతవరం సబ్ స్టేషన్ వరకు 13 కిలోమీటర్ల మేర రూ.2.20 కోట్లతో 33కె.వి నూతన విద్యుత్ లైన్ నిర్మాణం పూర్తి అయి ప్రజలకు అందుబాటులోకి వచ్చిందన్నారు. నందివాడ మండలంలో ప్రత్యేక పరిస్థితుల వల్ల అక్కడి గ్రామాల్లో అధికంగా విద్యుత్ సమస్యలు అధికంగానెలకొన్నాయన్నారు. అక్కడి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కోటి 40 లక్షల నిధులతో నూతన విద్యుత్ లైన్లు వేస్తున్నట్లు తెలిపారు. ఆ పనులు ఇప్పటికే 80% పూర్తయి అయ్యాయని తెలిపారు. ప్రజల విద్యుత్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని 56 లక్షల నిధులతో గుడివాడ పట్టణంలో ఐదు, నందివాడ మండలం లక్ష్మీనరసింహ పురంలో ఒక హెవీ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు.

# మంగళగిరి పట్టణంలో సీఎం సహాయనిధి చెక్కులు అందజేత



మంగళగిరి (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో స్థానిక నాయకులు బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. మంగళగిరి పట్టణంలోని 24వ వార్డుకు చెందిన నల్లమోలు శివనాగేశ్వరమ్మకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ. 31,278 విలువైన చెక్కును, టిప్పర్లబజార్‌కు చెందిన భవాని సరస్వతికి రూ. 1,23,478 విలువైన చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్ మాట్లాడుతూ సీఎం సహాయనిధి ద్వారా అర్హులైన పేదలకు ఆర్థిక సహాయం అందడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవుతున్నాయని, ముఖ్యంగా వైద్య రంగంలో అందుబాటులో ఉన్న ఈ సేవలు అనేక కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వాసా పద్మ, షేక్ రియాజ్, గంజి చంద్రశేఖర్, గుంటి నాగరాజు, ఊట్ల శ్రీమన్నారాయణ, మున్నంగి శివ శేషగిరిరావు, ఆకురాతి నాగేంద్ర, షేక్ నజీర్, షేక్ అన్వార్ తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో షిల్ట్ తొలగింపు పనులు

●ప్రారంభించిన నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టణాభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా, నందిగామ పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్‌లో ఉన్న బాబు జగజీవన్‌రామ్ బిల్డింగ్ వద్ద రూ.15 లక్షల వ్యయంతో కాలువ (షిల్ట్) పూడికతీత పనులకు నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య బుధవారం శంకుస్థాపన చేశారు. నందిగామ పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి ఈ కాలువ పూడికతీత పనులు కీలకమైనవని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. "పట్టణంలో శుభ్రత, పరిశుభ్రతను మెరుగుపరచడంతోపాటు, వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలను తగ్గించేందుకు ఈ పనులు దోహదపడతాయన్నారు. ప్రజల సౌకర్యం కోసం మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆమె పేర్కొన్నారు. ఈ పనులు పూర్తయితే, నందిగామలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడడంతోపాటు, పట్టణం మరింత శుభ్రంగా, ఆరోగ్యకరంగా మాతుందన్నారు. రూ.15 లక్షలు ఆర్థిక శాఖ (ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్) ద్వారా మంజూరు చేయడం జరిగిందని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లోవరాజ్, స్థానిక కూటమి నేతలు, అధికారులు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పామాయిల్, ఉద్యానపంటలతో రెట్టింపు ఆదాయం

●మెగా పామాయిల్ ప్లాంటేషన్ ప్రోగ్రాంలో చీఫ్ విప్ జీవీ



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో పామాయిల్, ఉద్యాన పంటలతో రెట్టింపు ఆదాయాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని, వాటిని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ప్రతి ఎకరాకు రూ.లక్ష నుంచి లక్షన్నర వరకు ఆదాయంతో మెరుగైన గిట్టుబాటు ధరలు ఇచ్చే పామాయిల్ సాగుని అందిపుచ్చుకోవాలని ఆయన కోరారు. ఈ పంటలో చిన్న రైతులకు రూ.57వేల సాయం అందుతుందని, 90శాతం రాయితీతో డ్రిప్ ఇరిగేషన్ సామాగ్రి ఇస్తున్నారని, మొక్కలు ఉచితంగా అందిస్తున్నారని, ఎరువులు వేసేందుకు, గుంతలు తీసేందుకు కూడా ప్రభుత్వమే డబ్బులు ఇస్తోందన్నారు. వినుకొండ నియోజకవర్గం, ఈపూరు మండలం, ముప్పాళ్లలో మెగా పామాయిల్ ప్లాంటేషన్ ప్రోగ్రాం, రైతుల అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అధికారులు పామాయిల్ సాగు పద్ధతు లు, తెగుళ్ల నివారణ, మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన కల్పించారు. అనంతరం జీవీ మాట్లా డుతూ పామాయిల్ తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి అందిస్తుందని తెలిపారు. వరిసాగుతో ఆదాయం తక్కువ ఉంటున్న నేపథ్యంలో రైతుల తలసరి ఆదాయం పెంచేందుకు పామాయిల్, ఉద్యానపంటల సాగు ఎంతో అవసరమన్నారు. ఏలూరు, పశ్చిమగోదావరి, తూర్పు గోదావరి జిల్లాల్లో పామాయిల్ అత్యధికంగా సాగు అవుతోందన్న ఆయన పల్నాడు జిల్లా కూడా ఆ జాబితాలో ముందు వరసలో నిలవాలని ఆకాంక్షించారు. దేశంలో అత్యధికంగా పామాయిల్ ఎగుమతి చేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్న జీవీ... పల్నాడు ప్రాంతంలోనూ పామాయిల్ సాగుకు ఎంతో అనుకూలమైన నేలలు ఉన్నట్లు తెలిపారు ఈపూరు మండలం మొత్తం వాటిని ప్రోత్సహిస్తామన్నారు. పామాయిల్ సాగుకు ముందుకు వచ్చిన రైతులు అందరికీ అభినందనలు తెలిపారు.

**ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం చంద్రబాబుతోనే...**

ఈ సందర్భంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ యాత్ర ఎంతో విజయవంతమైందన్న జీవీ ఆ ఒప్పందాల ద్వారా అమరావతి, విశాఖ సహా వివిధ ప్రాంతాల్లో పెద్దఎత్తున పరిశ్రమలు, వేలాదిమందికి ఉద్యోగాలు రానున్నట్లు తెలిపారు. జగన్ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రతిష్ఠ, ప్రజల ఆదాయం, పరిశ్రమలు అన్ని కూల్చడం తప్ప ఇలా నిలబెట్టడం సాధ్యం కాలేదని ఎద్దేవా చేశారు . ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను తిరిగి బలంగా నిలబెట్టాలన్న సీఎం చంద్రబాబు ప్రయత్నాలకు దేశ విదేశాల నుంచి మద్దతు లభిస్తోందని, సింగపూర్ పర్యటన సానుకూల ఫలితాలే అందుకు నిద ర్శనమన్నారు. సులభతర వాణిజ్యంలో జగన్ రాష్ట్రాన్ని 19వ స్థానానికి పడేస్తే చంద్రబాబు 4వ స్థానానికి తీసుకుని వచ్చారని, ఆ కృషి, నమ్మకాన్ని గుర్తిస్తునే వివిధ కంపెనీలు తిరిగి ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. ఏపీ బ్రాండ్ బిల్డింగ్‌కు ఇది ఆరంభం మాత్రమే అన్న జీవీ భవిష్యత్‌లో మరిన్ని పరిశ్రమలు, పెట్టుబడులతో ఆంధ్రప్రదేశ్ నంబర్-1గా ఎదుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు, వ్యవసాయ అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజ సేవకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి

● పేదరికాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించాలి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి




గుంటూరు (చైతన్యరథం): సమాజంలో వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తులు సమాజ సేవకు ప్రతి ఒక్కరూ పునరంకితం అవ్వాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. మంగళవారం వివిధ ప్రైవేట్, కళాశాల యాజమాన్యంతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి తన క్యాంపు కార్యాలయంలో పీ-4 గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... దేశంలో ఏంతో మంది పాలకులు మారిన కూడా పేదరికాన్ని పూర్తి స్థాయిలో నిర్మూలించలేకపోయారని, పేదరికం లేని సమాజము వలన అసమానతలు తగ్గుతాయిని, చంద్రబాబు భావించి పీ - 4 అనే కార్యక్రమానికి నాంది పలికారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. దీని కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, సమాజంలో మార్పు తీసుకొచ్చే శక్తి ఉపాధ్యాయులకే ఉంటుందని, అటువంటి వ్యక్తులు ముందుకు వస్తే, మార్పు ఖాయమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఒక బ్రహ్మాండమైన ఆలోచనతో ముందుకు వచ్చారని, రాష్ట్రంలో పేదరికం నిర్మూలించి, ప్రతి ఒక్కరిని ఆర్థికముగా బలోపేతం చేయాలని లక్ష్యంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఇప్పటికే అనేక రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులతో సమావేశాలు ఏర్పాటు చేసి పీ - 4 లక్ష్యాలను వివరించామని, చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతిస్తున్నారని, ఉపాధ్యాయులుగా మీరు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని, మీ పాఠశాలల, కళాశాలకు వచ్చే బంగారు కుటుంబాల విద్యార్థిని, విద్యార్థులకు ఆర్థికంగా సహాయం, విద్యాపరంగా సహాయం అందించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు.

# ప్రజల కోసం.. ప్రజల వెంట టీడీపీ ఎమ్మెల్యే నసీర్

గుంటూరు (చైతన్యరథం): సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు అంటూ ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే నసీర్ కు అన్ని ప్రాంతాల నుంచి బ్రహ్మరథం పడుతున్నారు. గత ఐదేళ్లలో రోడ్లు లేక, నీళ్లు రాక, కాలువలు పూడికలు తీయక అవస్థలు పడిన ప్రజలకు.. కేవలం ఏడాది కాలంలోనే అన్ని మౌలిక వసతులు కల్పించిన ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆహ్వానిస్తున్నారు. సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్‌తో కలిసి గుంటూరులోని ఏడో డివిజన్‌లో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. తొలుత స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఎల్లప్పుడూ ప్రజల వెంట నడిచే నాయకుడు మరోసారి పండుగలా కదిలి రావడంతో ఆ ప్రాంత ప్రజలు పులకించిపోయారు. అక్కా.. బాగున్నారా? నీళ్లు సమయానికి వస్తున్నాయా? తల్లికి వందనం డబ్బులు పడ్డాయా? అంటూ ఎమ్మెల్యే నసీర్ ఆప్యాయంగా పలకరించారు. ఆ ప్రాంతంలో తల్లికి వందనం నిధులు పడిన తల్లిదండ్రులు తమకు కూడా పథకం అందిందని, పిల్లలను సంతోషంగా పాఠశాలలకు పంపిస్తున్నామని తెలిపారు. ఏడాది నుంచి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటున్నామని, దీంతో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కాలనీల రూపురేఖలు మారుతున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఏ ఒక్కరూ అనారోగ్య కారణంగా ఇబ్బందులు పడకూడదనే మహోన్నత లక్ష్యంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటున్నామని తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు సుమారు 200 మందికి రూ.3.50 కోట్ల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించామని వెల్లడించారు.



చైతన్యరథం

# జోన్-4

(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)

# 2న సీఎం చంద్రబాబు దర్శి రాక

తూర్పు వీరాయపాలెంలో అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం ఏర్పాట్లను సమీక్షించిన మంత్రి డోలా

కలెక్టర్ తమీమ్ అన్సారియా, డాక్టర్ లక్ష్మి, అధికారుల బృందం



దర్శి, (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వచ్చే నెల 2వ తేదీన ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి వెల్లడించారు. ఏడాది కూటమి పాలనలో ప్రతి హామీని అమలు చేస్తున్నామని ఆయన ప్రకటించారు. అందులో భాగంగానే అన్నదాత సుఖీభవతో 4 విడతలుగా రైతులకు 20వేల రూపాయల నగదు అందజేయడం జరుగుతుంది అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నగదుకు తోడు రాష్ట్ర ప్రభుత్వం మరో 14 వేల రూపాయలు జోడించి ఇస్తున్నామన్నారు. తొలి విడతగా 7000 రూపాయలు నగదు 2వ తేదీన ముఖ్యమంత్రి దర్శిలో రైతుల అకౌంట్లకు జమ చేస్తారన్నారు. అందుకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించేందుకు దర్శి మండలం, తూర్పు వీరాయపాలెం వచ్చామని ఆయన వివరించారు. ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తున్నామన్నారు. గురుకుల పాఠశాలలో ఉత్తమ విద్యా ఫలితాలు వస్తున్నాయని, అది చూసి ఓర్వలేక వైసీపీ అల్లరి మూకలు గురుకుల పాఠశాలలో కండువాలు వేసుకుని వీరంగం సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడాది కాలంలో 300 కోట్ల రూపాయలను గురుకుల పాఠశాల అభివృద్ధికి ఖర్చు చేశామన్నారు. అల్లర్లు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన అన్నదాత సుఖీభవ అమలు పథకం దర్శిలో ప్రారంభించడం, ఈ ప్రాంత ప్రజానీకం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైతు సమస్యలు తెలిసిన సీఎం చంద్రబాబు

మార్కాపురం, (చైతన్యరథం): ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి దరిమడుగు గ్రామంలో పంట పిచికారి డ్రోన్ యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు కుటుంబం నుంచి వచ్చిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు రైతుల కష్టాలు ఏంటో తెలుసుకొని సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఒక ఎకరాకు మామూలుగా పురుగుమందు పిచికారి చేయాలంటే దాదాపు రోజు సమయం తీసుకుంటుందని అదే పనిని డ్రోన్ నిమిషాలలో పూర్తి చేస్తుందని తెలిపారు. తద్వారా రైతులకు శ్రమ తగ్గుతుందని అధిక దిగుబడులకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ డ్రోన్ల ద్వారా కొంత



నిరుద్యోగ సమస్య కూడా తీరుతుందని వారికి ఉపాధి కూడా లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దరిమడుగు రైతు సోదరులు, తెలుగుదేశం నాయకులు, డ్వాక్రా మహిళలు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి

నెల్లూరు రూరల్, (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని ఆమంచర్ల గ్రామంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. రెవెన్యూ సమస్యలు లేని నియోజకవర్గంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి హామీ ఇచ్చారు.పై కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, టిడిపి మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంచార్జి వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి జలదంకి సుధాకర్, గ్రామ




ఉపసర్పంచ్ మల్లినేని వేణు నాయుడు, జడ్పీ కో- ఆప్షన్ మెంబర్ అల్లాబక్షు, టీడీపీ నాయకులు వెంకటేశ్వర్లు నాయుడు, చిరంజీవి నాయుడు, వాకా వెంకటేశ్వర్లు, గుడి రఘురామయ్య, కూకటి పుట్టయ్య, డిప్యూటీ తహసీల్దార్ నాజర్, మండల సర్వేయర్ రామ్ కుమార్, ఆర్.ఐ.శివ, వీఆర్వో రవిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డు ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి కేంద్రం

నెల్లూరులో పైలెట్ ప్రాజెక్టు, ఛైర్మన్ అజీజ్ వెల్లడి

నెల్లూరు, (చైతన్యరథం): ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో త్వరలో నెల్లూరు జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా కుట్టుమిషన్‌ల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసి ముస్లిం మహిళలకు శిక్షణ అందించి శిక్షణ అనంతరం వారికి ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేయబోతున్నారు. ఇందులో భాగంగా ఏపీ వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ హరనాథ పురంలోని వారి నివాసానికి పలు రకాల కుట్టు మిషన్లను తెప్పించి వాటి నాణ్యత మరియు పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మిషన్ లలో పలు మార్పులను సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలో నెల్లూరు జిల్లా లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లు ఏర్పాటు చేసి మహిళలకు శిక్షణ అందించి ఉచితంగా కుట్టు



మిషన్లు అందిస్తామని, ముస్లిం మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం సర్వేపల్లి, ఆత్మకూరు, నెల్లూరు నగరం మరియు నెల్లూరు రూరల్ నియోజకవర్గాలలో ప్రారంభించబోతున్నామని తెలిపారు.




## మల్లవరంలో సుపరిపాలనలో తొలి అడుగు

కార్యక్రమంలో పాల్గొన్న ఎరిక్సన్‌బాబు

పెద్దారవీడు, (చైతన్యరథం): మండలం మల్లవరం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. సుపరిపాలనలో భాగంగా ఏడాది పాలనలో ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని, సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్రం ప్రయాణిస్తుందని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు... కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, మండల టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తీగలేరు వాగుపై కోటి రూపాయల అంచనాతో చెక్ డ్యామ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఈ చెక్ డ్యామ్ నీటి నిల్వ ద్వారా ఎంతో ఉపయోగకరమైనదని తెలిపారు.

## అక్రమ వడ్డీ వ్యాపారుల నడ్డివిరగ్గొట్టాలి

ఎస్పీ మణికంఠ చందోలుకు సప్తగిరి ప్రసాద్ వినతి



చిత్తూరు, (చైతన్యరథం): అక్రమ వడ్డీలు వసూలు చేస్తూ, అధిక వడ్డీలతో ప్రజలను, రైతులని, సామాన్య మధ్య తరగతి కుటుంబీకులను వేధిస్తున్న వడ్డీ రాక్షసులను ఉక్కు పాదంతో అణిచివేయాలని చిత్తూరు ఎస్పీ శ్రీ మణికంఠ చందోలును రాష్ట్ర అధికార ప్రతినిధి తెలుగుదేశం పార్టీ సప్తగిరి ప్రసాద్ కోరారు. ఈ మేరకు బుధవారం ఆయనకు వినతిపత్రం సమర్పించారు. రోజువారీ వడ్డీ ల పేరుతో సామాన్య మధ్యతరగతి కుటుంబాల రక్తం పిలుస్తూ నాశనం చేస్తూన్నారన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతున్నారని ఫిర్యాదు చేశారు. గ్రామాల్లో విచ్చలవిడిగా ప్రజలను, రైతులు వేధిస్తున్నారని ఆరోపించారు. చదువురాని రైతుల దగ్గర నుండి వ్యవసాయ భూములను, ఇండ్లని తనఖా పెట్టించుకుని, వాళ్ళ దగ్గర నుండి వేలాది రూపాయల లక్షలాది రూపాయలు తీసుకొని వాళ్లకి తీసుకొని వాళ్లని వేధిస్తూ, వారి భూమిని డబ్బులు చెల్లిస్తామన్న కూడా తిరిగి ఇవ్వకుండా వేధిస్తున్నారన్నారు. రైతులను కొన్ని సందర్భాలలో ఆత్మహత్యలు చేసుకునే విధంగా వేధిస్తున్నారన్నారు. గుర్తింపులేని వడ్డీ వ్యాపారుల భరతం పట్టాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన చిత్తూరు ఎస్పీ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని, గంజాయి, అక్రమ వడ్డీ వ్యాపారులు, లాటరీ మాఫియా, మైక్రో ఫైనాన్స్, లోన్ యాప్స్, ఆటో ఫైనాన్స్, పైన ఉక్కు పాదం మోపుతామని హామీ ఇచ్చారని ప్రసాద్ వెల్లడించారు. కార్యక్రమంలో తెలుగు యువత కార్యదర్శి దొమ్మరపల్లి వినోద్ కుమార్, చారాల వినోద్ కుమార్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

నెల్లూరు, (చైతన్యరథం): మంత్రి నారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు ఆదేశాల మేరకు ఇన్‌చార్జి డాక్టర్ గణేశ్‌కుమార్ ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షుడు కల్లకుంట భాస్కర్, ఉపాధ్యక్షులు మదనం భేటీ మునిశేఖర్ , బూత్ ఇంచార్జ్‌లు కాంట్రాక్టర్లు కంచి కృష్ణ, నీలకంఠం మునికృష్ణ, 65 బూత్ కో కన్వీనర్ సునీల్ సింగ్ గౌడ్‌తో కలసి పర్యటించారు. పలువురు సమస్యలు ఇంచార్జ్ దృష్టికి తెచ్చారు. సూపర్ సిక్స్ పథకాలు గురించి అడిగి మరీ తెలుసుకున్నారు. ప్రతి సమస్యనీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమ్మె విరమణతో వేగవంతంగా కాంపాక్టర్లు, రోబో ట్రాక్టర్ సాయంతో ముఖ్యమైన అన్ని శానిటేషన్ పనులు పూర్తి చేయించారు.





## మంచి చేయాలనుకుంటే నిందలేస్తున్నారు

నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి ఆవేదన

నెల్లూరు, (చైతన్యరథం): క్వార్ట్జ్ ఎక్స్‌పోర్ట్ విషయంలో తప్పుడు ప్రచారాలపై నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కొట్టి పడేశారు. తాను కూటమి ప్రభుత్వ అనుమతితో, నిజాయతీకి కట్టుబడి కంపెనీ పెట్టాలని భావించానని, కానీ రాజకీయాల్లోకి వచ్చి సేవ చేస్తుంటే తప్పుడు ప్రచారాలు, ఆరోపణలు బాధిస్తున్నాయని చెప్పారు. ఇకపై క్వార్ట్జ్‌కి తనకు ఎలాంటి సంబంధం లేదని, కంపెనీ పెట్టాలన్న ఆలోచనను విరమించుకుంటున్నట్లు ప్రకటించారు. చట్టబద్ధంగా ఈ ఏడాది కాలంలో నా కంపెనీల ద్వారా 19 వేల టన్నులను ఎక్స్‌పోర్ట్ చేస్తే తాను కోట్లు కొల్లగొట్టానని ఆరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు. తన వ్యాపారంలో వస్తున్న టర్నోవర్ ఎంత.. క్వార్ట్జ్ ఎంత అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జులై -2024 నుంచి జూన్- 2025 మధ్య 96 కంపెనీల ద్వారా చైనాకు చెన్నై పోర్టు ద్వారా 1,60,604 టన్నులు ఎక్స్‌పోర్ట్ అయితే.. తాను ఏర్పాటు చేసిన కంపెనీలు ఫినీ క్వార్ట్జ్, లక్ష్మీ క్వార్ట్జ్ శాండ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల ద్వారా 19,608 వేల టన్నులు ఎక్స్‌పోర్ట్ చేసినట్లు వివరించారు. ఈ 19 వేల టన్నులతో తాను సంపాదించింది ఏమిటని ఆయన ప్రశ్నించారు. గతంలో జనవరి 2023 నుంచి జూన్ 2024 మధ్య ఇదే పోర్టు ద్వారా ఎక్స్‌పోర్ట్ చేసింది అక్షరాలా 967186 వేల టన్నులని ఆయన వివరించారు. చెత్తా చెదారాన్నంతా ఎక్స్‌పోర్ట్ చేయడం వల్ల చైనా కంపెనీలు మూత పడే పరిస్థితి దాపురించిందని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా, అన్ని అనుమతులు తీసుకుని తాను క్వార్ట్జ్ కు సంబంధించి కంపెనీ పెట్టాలని భావించానని, అందుకు అనుగుణంగా 400 కోట్ల వ్యయంతో కంపెనీ ఏర్పాటు చేసేలా చైనాకు ప్రత్యేక బృందాన్ని పంపించామన్నారు. తన కంపెనీల ద్వారా క్వార్ట్జ్‌ను చైనాలో క్రూసిబుల్స్ తయారీలో ఇన్నర్ లేయర్, ఔటర్ లేయర్ కు ఉపయోగకరంగా ఉంటుందా అని టెస్టింగ్ కోసం పంపామన్నారు. అయితే ఈ ఆరోపణలతో ఇక కంపెనీ ఏర్పాటు ప్రయత్నాన్ని విరమించుకుంటున్నట్లు ప్రకటించారు. సీఎస్ఆర్ ఫండ్ అనేది కూడా సొంత నిధులేనని, సీఎస్ఆర్ నిధుల ద్వారా ప్రజోపయోగ కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు.

# బటన్లు నొక్కి రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టారు

## జగన్ పాలనపై మంత్రి కొలుసు ఆగ్రహం పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



కళ్యాణదుర్గం, (చైతన్యరథం): అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలంతో పాటు ఇల్లు కూడా మంజూరు చేస్తామని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, పార్టీ పరిశీలకుడు నాగేశ్వర్ యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు ఆయన వెంట ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల పేరుతో బటన్లు నొక్కి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశాడని జగన్‌పై నిప్పులు చెరిగారు. ఆ అప్పుల ఊబి నుంచి బయట పడేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అనేక దేశాలు తిరిగి పెట్టుబడులు తీసుకువచ్చి ఒక వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ మరో వైపు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నారన్నారు. గత ఐదేళ్లు రాయలసీమ ప్రాంతానికి చెందిన ముఖ్యమంత్రిగా ఉండి కనీసం తాగు సాగునీరు ప్రాజెక్టులను పట్టించుకోలేదని, లేకేజీ అవుతున్న గేట్ల మరమ్మత్తులు కూడా చేయించలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాయలసీమ ప్రాజెక్టులకు నిధులు కేటాయించారన్నారు..గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నీటి ప్రాజెక్ట్ లను నిర్వీర్యం చేశారన్నారు. ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా చాపిరి దగ్గర వరకు నీళ్లు వస్తున్నా మిగిలిన ఒకటిన్నర కిలోమీటర్ కాలువ తవ్వకపోవడంతో ఆగిపోయాయని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పుడు తిరిగి కాలువ పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రైతులు కూడా సహకరిస్తే త్వరలోనే పనులు పూర్తి చేసి చెరువుకు నీళ్లు తీసుకువస్తామన్నారు.. మన ప్రాంతంలో గతంలో జరిగిన అవకతవకల కారణంగా ఎంతో మంది లబ్ది దారులకు ఇల్లు రాకుండా పోతున్నాయని వాటిని మంత్రి గారి ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వారికి కూడా లబ్ది పొందేల చూస్తామని తెలిపారు. చాపిరి పంచాయతీకి గతంలో ఒక్క రూపాయి కూడా అభివృద్ధికి నోచుకోలేదని నేడు 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు మంజూరు చేసి పనులు ప్రారంభించామన్నారు.



# ప్రజా సమస్యలు తెలుసుకోడమే ముఖ్యం తీర్చిన తర్వాత పూలహారాలు వేయించుకుందాం

## బత్తలపల్లిలో మీ సమస్య-మా బాధ్యతను ప్రారంభించిన శ్రీరామ్

ధర్మవరం, (చైతన్యరథం): ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రజల వద్దకు వెళ్తున్నామని.. అలాంటప్పుడు పూలహారాలు, శాలువాలతో హడావుడి చేయవద్దని పార్టీ శ్రేణులకు ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సూచించారు. బత్తలపల్లి మండల కేంద్రంలో ఆయన మీ సమస్య-మాబాధ్యత కార్యక్రమాన్ని ప్రారంభించారు. 1వ సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ లో పాల్గొనేందుకు వెళ్లగా నాయకులు, స్థానిక ప్రజలు పూలహారాలు వేసేందుకు వచ్చారు. అయితే తాము మీ సమస్యలు తెలుసుకునేందుకు వచ్చామని.. వాటిని పరిష్కరించిన తర్వాతే వీటిని స్వీకరిస్తామన్నారు. ఆ తర్వాత గ్రీవెన్స్ లో పాల్గొని ప్రజల సమస్యలను విన్నారు. ఎక్కువగా నూతన పింఛన్లు, రేషన్ కార్డులు, హౌస్ మ్యాపింగ్, విద్యుత్ సమస్యలు, తల్లికి వందన అందలేదని వంటి అంశాల గురించి అర్జీలు వచ్చాయి. ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి..అది ఎవరి దృష్టికి వెళ్లాలన్నది చూసుకోవాలని నాయకులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన వాటి గురించి ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. అవి మంజూరైన వెంటనే మీ ఇంటి వద్దకే మా నాయకులు తెచ్చి ఇస్తారని చెప్పారు. చాలా మంది శ్రీరామ్ సమాధానంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి సమస్యను నాయకుడే బాధ్యత తీసుకోవాలన్నారు. వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. ఏడాది పాలన తర్వాత ప్రజల వద్దకు వచ్చి వారి సమస్యలు తెలుసుకుంటున్నామని.. వీటిలో కొన్ని ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయాలు ఉన్నాయన్నారు. అలాంటి వాటిని కచ్చితంగా ప్రజల దృష్టికి తీసుకెళ్తామన్నారు. మరికొన్నింటికి స్థానికంగానే పరిష్కారం చూపిస్తామని శ్రీరామ్ స్పష్టం చేశారు...

# పీ4తో పేదరికం లేని సమాజం

గోరంట్ల, (చైతన్యరథం): అట్టడుగున కుటుంబాలను పైకి తీసుకురావడం పి 4 ప్రధాన లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆలోచనతో, పేదరికం లేని సమాజాన్ని ఏర్పాటు చేసే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం పీ4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ భాగస్వామ్యం) కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. గోరంట్ల మండల కేంద్రంలో మంత్రి సవిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. గోరంట్ల మండలానికి చెందిన పలువురు నాయకులు వ్యాపారస్తులు నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కొంతమంది పేదలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నప్పటికీ కొన్ని ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న తరుణంలో పేదరిక నిర్మూలన ధ్యేయంగా ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. మండలంలో ఆర్థికంగా స్థిరపడిన ప్రతి ఒక్కరూ, విదేశాలలో ఉండే ఎన్నారైలు పీ4 భాగస్వామ్యులు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భాగస్వాములైన నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ, డీఎస్పీ నర్సింగప్ప, డీపీఓ సమత, ఎంపీడీవో నరేంద్ర ఎమ్మార్వో మారుతి, మండల నాయకులు కార్యకర్తలు పలువురు వ్యాపారస్తులు పాల్గొన్నారు.



# సిగ్గులేని వైసీపీ నేతల సరికొత్త నాటకాలు

## అనంతపురం టీడీపీ నాయకుల ఆగ్రహం

వైసీపీ కార్యకర్తల ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాలనపై విమర్శలు చేయడం కాదు సామాన్యుల వద్దకు వెళ్తే కూటమి ప్రభుత్వ పాలన గురించి చెబుతారని వైసీపీ నాయకులకు తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ సూచించారు. అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో తెలుగుయువత నాయకులతో మీడియాతో మాట్లాడుతూ బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ పేరుతో వైసీపీ నాయకులు కొత్త రకం నాటకాలకు తెర లేపారన్నారు. వైసీపీ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేయడం వల్లే టీడీపీకి అధికారం ఇచ్చారని తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. వైసీపీ నాయకులు ఏ ఇంటికి వెళ్లినా తల్లికి వందనం అందుతోందని చెబుతున్నారన్నారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి.. ప్రజల అభిమానం చొరగొన్నారన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రతి ఇంటికి తాము వెళుతున్నామని.. వైసిపి వారు మాత్రం ఆ పార్టీ నాయకుల ఇళ్లకు మాత్రమే వెళుతున్నారన్నారు. వైసీపీ పార్టీ నాయకుల ఇళ్లకు ఈ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందాయన్నారు. మీరు జగన్ ఫోటోలతో విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు ఇస్తే.. మంత్రి నారా లోకేష్ సారథ్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ పేరు మీద విద్యార్థులకు నాణ్యమైన బ్యాగులు, స్కూల్ యూనిఫాం లు అందించారన్నారు. ప్రస్తుతం వైసీపీ నాయకులు చెప్పే మాటలు ఎవరూ నమ్మడం లేదని.. కొన్ని చోట వారికి అవమానాలే ఎదురవుతున్నాయని సాకే లక్ష్మీనరసింహ పేర్కొన్నారు. టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి శివకృష్ణ, తెలుగుయువత నాయకుడు శశి భూషణ్ లు పాల్గొన్నారు.




# సమన్వయంతోనే సత్ఫలితాలు సాధించాలి

## - మడకశిర మున్సిపల్ సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

మడకశిర, (చైతన్యరథం): ప్రజాప్రతినిధులు, అధికారులు నిత్యం సమన్వయంతో ముందుకెళితే మంచి ఫలితాలు సాధించవచ్చని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యుడు ఎమ్మెస్ రాజు అన్నారు. మడకశిర నగరపాలక పంచాయతీ చైర్మన్ రాజా నర్సింహ అధ్యక్షత జరిగిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే బుధవారం హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్లను అభినందించారు. కౌన్సిలర్లు, చైర్మన్ తదితరులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మడకశిర మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ముందువరుసలో నిలబెట్టాలన్నారు. దీనికోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజల వద్దకే వెళ్లి తెలుసుకుంటే ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరుగుతుందన్నారు. ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం కూడా పెరుగుతుందన్నారు. వార్డు కౌన్సిలర్లు విధిగా ప్రతి శుక్రవారం, శనివారం వారివారి వార్డుల్లో సంబంధిత అధికారులతో కలిసి పర్యటించి, ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకోవాలన్నారు. ప్రజలు చెప్పే చిన్న చిన్న సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తే చాలా సంతోషపడతారు. మున్సిపాలిటీకి ఆదాయాన్ని పెంచే దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఆలోచించాలన్నారు. అధికారులు తమ సచివాలయం పరిధిలో ప్రజాప్రతినిధులు పర్యటించే సమయంలో తప్పకుండా అందుబాటులో ఉండాలన్నారు.మడకశిర నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు సమావేశం పలు నిర్ణయాలు తీసుకుంది. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభావతి, వార్డు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.





## చాపిరిలో ఇంటింటికీ టీడీపీ

కళ్యాణదుర్గం, (చైతన్యరథం): అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం చాపిరి గ్రామంలో జరుగుతున్న సుపరి పాలనలో తొలి అడుగు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమానికి గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, పార్టీ పరిశీలకులు నాగేశ్వర్ యాదవ్, టీడీపీ నాయకులు హాజరయ్యారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీ దొడగట్ట టీడీపీ నాయకులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. మహర్షి వాల్మీకి, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ముందుకు సాగారు.

జాతీయం

చైతన్యరథం





# నిస్సార్‌తో నింగికి దూసుకెళ్లిన జీఎస్ఎల్వీ

### ఆనందంలో షార్ శాస్త్రవేత్తలు, వెల్లువెత్తిన ప్రశంసలు

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరో ఘన విజయాన్ని నమోదు చేసుకుంది. తిరుపతి జిల్లాలోని శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి జీఎస్ఎల్వీ, ఎఫ్16 రాకెట్‌ను విజయవంతంగా నింగిలోకి పంపింది. నాసా-ఇస్రో సంయుక్తంగా అభివృద్ధి చేసిన సింథటిక్ ఎపెర్చర్ రాడార్ నైసార్ ఉపగ్రహాన్ని మోసుకెళ్లింది. ఇది రెండు దేశాలు కలిసి సంయుక్తంగా అభివృద్ధి చేసిన మొదటి ఉపగ్రహం కావడం విశేషం. ఇస్రో విడుదల చేసిన సమాచారం ప్రకారం, రాకెట్ బయలుదేరిన 18 నిమిషాల 58 సెకన్ల తర్వాత, 747 కిలోమీటర్ల ఎత్తులో, 2,382 కిలోల బరువుతో కూడిన ఉపగ్రహాన్ని ఖాళీ కక్ష్యలో వేరు చేశారు. ఈ శాటిలైట్ అత్యంత ఖరీదైన ఎర్త్ అబ్జర్వేషన్ ఉపగ్రహంగా గుర్తింపు పొందింది. నాసా దాదాపు 116 బిలియన్ డాలర్లు, భారత్ వైపు నుంచి 80 మిలియన్ డాలర్లు ఈ ప్రాజెక్టుకు ఖర్చు చేశాయి. ఈ శాటిలైట్ వినియోగంతో భూమిపై వాతావరణ మార్పులు, భూకంపాల అవగాహన, అడవుల క్షీణత, గ్లేసియర్ల కరుగుదల వంటి పలు అంశాలపై అధునాతన సమాచారం అందించనుంది. ఇప్పటి వరకు భారత్ అంతరిక్షంలో ప్రవేశపెట్టిన ఉపగ్రహాలలో ఇది అత్యంత శక్తివంతమైన ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్‌గా గుర్తింపు పొందింది. ఈ కీలక ప్రయోగం ద్వారా భారత అంతరిక్ష పరిశోధనల్లో మరో ప్రస్థానం ప్రారంభమయింది. ఈ విజయం భవిష్యత్ అంతరిక్ష ప్రయోగ భాగస్వామ్యాలకు మార్గదర్శిగా నిలవనుంది. పన్నెండు రోజులకు ఒకసారి నిస్సార్ ఉపగ్రహం భూ మొత్తాన్ని స్కాన్ చేస్తుంది. భూమి పొరల్లో ఏ మాత్రం సెంటిమీటర్ వ్యత్యాసం వచ్చినా గుర్తిస్తుంది. పర్వతాలు మంచు పర్వతాలు విరిగి పడటం అగ్నిపర్వతాలు పేలుళ్లు భూకంపాల సంకేతాలను క్షణాల్లో గుర్తిస్తుంది. సముద్రాల్లో మంచు పర్వతాలు వాటి మందం అవి కరిగే పరిణామాలను తెలియజేస్తుంది. భూమిపై ఉన్నటువంటి అడవులు, పంటల విస్తీర్ణం, పచ్చదనం పర్యావరణం నీటి వనరులు నేలలో తేమ తదితర వివరాలను శాటిలైట్ అందిస్తుంది ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణన్ తెలియజేశారు.

### ఉగ్రవాదాన్ని వదలే వదిలే వరకూ

## సింధూ జలాల నిలిపివేత

**- విదేశాంగ మంత్రి జైశంకర్**



దాయాది పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని వదిలి పెట్టేవరకు సింధూ జలాల నిలిపివేత కొసాగుతుందని బుధవారం రాజ్యసభలో విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్ స్పష్టంచేశారు. నీరు, రక్తం కలిసి ప్రవహించవని మరోసారి తేల్చిచెప్పారు. ఈ ఒప్పందం కుదుర్చుకొన్న సమయంలో అధికారంలో ఉన్నవారు భారత రైతుల కంటే పాకిస్థాన్ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చారని దుయ్యబట్టారు. అలాగే గత కాంగ్రెస్ పాలనలో తీసుకున్న నిర్ణయాలను తప్పుపట్టారు. 60 ఏళ్లపాటు మాజీ ప్రధాని నెహ్రూ నేతృత్వంలోని ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దలేమని పేర్కొన్నారు. కానీ వాటిని మార్చవచ్చని మోదీ ప్రభుత్వం చూపించిందన్నారు. అందుకు ఉదాహరణలే.. ఆర్టికల్ 370 రద్దు ఇప్పుడు సింధూ జలాల ఒప్పందాన్ని సరిదిద్దుతున్నాం” అని వెల్లడించారు. అలాగే పహల్గాం దాడికి కారణమైన ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌ను తన నివేదికలో ఐరాస తొలిసారి ప్రస్తావించిందని జైశంకర్ వెల్లడించారు. 1960ల్లో భారత్, పాక్‌ల మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. దాంతో సింధూ నదితో పాటు దాని పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్‌లపై కూడా పాకిస్థాన్‌కు హక్కులు. దక్కాయి. ఉగ్రదాడి దృష్ట్యా దీని అమలును న్యూఢిల్లీ నిలిపివేసింది. ఇది దాయాదికి కంటిమీద కునుకులేకుండా చేస్తోందని జైశంకర్ పేర్కొన్నారు. ఈ ఒప్పందం నిలిపివేత పాకిస్థాను ఎండబెట్టే అవకాశాలున్నాయి. ఆ దేశంలో నీటి సరఫరా అత్యధికంగా సింధూ జలాలపై ఆధారపడింది. అక్కడ వ్యవసాయానికి వాడే నీటిలో 80శాతం ఈ ఒప్పందం కింద లభించేదేనని గుర్తు చేశారు. పాకిస్థాన్ జీడీపీలో 25 శాతం ఈ నదుల నుంచే లభిస్తోందంటే, భారత నిర్ణయం ఆ దేశాన్ని భవిష్యత్తులో ఎలా ప్రభావితం చేయనుందో అర్థం చేసుకోవచ్చు అని వివరించారు.

అయితే ఏ దేశంతో కుదుర్చుకున్న ఒప్పందాన్నైనా రద్దు చేసుకొనే హక్కు భారత్‌కు ఉంటుంది. అంతర్జాతీయ ఒప్పందాలకు సంబంధించిన వియన్నా ఒప్పందంపై భారత్ సంతకం చేయలేదు. కాబట్టి పాక్ ఏ కోర్టుకు వెళ్లినా, అంతర్జాతీయ సంస్థకు వెళ్లినా వారు ఎటువంటి తీర్పు ఇచ్చినా అది భారత్‌కు వర్తించదని స్పష్టం చేశారు.

# పాక్ ముష్కరులపై ముప్పేట దాడి

### వ్యూహాత్మక సత్తా చాటిన భారత సైనికులు - ఉగ్రవాదులు దాక్కున్న టన్నెల్ మూసేసి మట్టుపెట్టేరు

పహల్గాం ఉగ్ర దాడి ముష్కరులను ‘ఆపరేషన్ మహాదేవ్ ద్వారా హతమార్చామని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఆపరేషన్ సిందూర్‌పై జరిగిన చర్చ సందర్భంగా ఈ విషయాన్ని ఆయన ధ్రువీకరించారు. ఈ దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులు చివరిసారిగా ఎం-9, రెండు ఏకే 47 తుపాకులు ఉపయోగించారు. ఆ తర్వాత మూడు నెలల పాటు ఉగ్రవాదులు సులేమాన్, అఫ్గానీ, జిబ్రాన్ ఎవరికంటా పడకుండా దాక్కున్నారు. అయితే.. ఈ పాకిస్థాన్ ముష్కరులు తిరిగి తమ దేశానికి వెళ్లలేకపోయారు. భద్రతా దళాల వ్యూహం కారణంగా వారు తప్పించుకోలేకపోయారు. పహల్గాం దాడి అనంతరం కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, ఉన్నతాధికారులు కాశ్మీర్‌కు వెళ్లిన సమయంలోనే ఈ వ్యూహాన్ని రూపొందించినట్లు తెలుస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో ముష్కరులు తిరిగి పాకిస్థాన్‌కు వెళ్లకుండా చూడాలని అమిత్ షా భద్రతా బలగాలకు స్పష్టం చేసినట్లు సమాచారం. ఉగ్రవాదులు వినియోగించిన 8 కిలోమీటర్ల మార్గాన్ని భద్రతా బలగాలు గుర్తించి ఆ ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేశాయి. ముష్కరులు చొరబాటుకు ఉపయోగించిన ఓ రహస్య టన్నెల్‌ను భద్రతా బలగాలు గుర్తించాయి. ఆ సొరంగాలను వరదలతో ముంచెత్తించారు. దీంతో ఉగ్రవాదులు తప్పించుకునే మార్గం లేకుండా పోయింది. ఆ తర్వాత దళాలు ముష్కరులు ఉన్న ప్రాంతాన్ని ట్రాక్ చేసి వారిని మట్టుబెట్టాయి. ఇక ‘ఆపరేషన్ మహాదేవ్’లో చనిపోయింది పహల్గాంలో దాడికి పాల్పడిన వారా? కాదా? అనే విషయాన్ని నిర్ధారించుకున్న తర్వాతే పార్లమెంటులో



కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రకటన చేశారు. “ముగ్గురు ఉగ్రవాదుల నుంచి స్వాధీనం చేసుకున్న ఒక ఎం-9, రెండు ఏకే-47 తుపాకులను ప్రత్యేక విమానంలో శ్రీనగర్ నుంచి చండీగఢ్ పంపాం. అక్కడి కేంద్ర ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో పరీక్షలు చేయించాం. ఆ తుపాకుల నుంచి తూటాలు ప్రయోగాత్మకంగా నిపుణులు పేల్చి చూశారు. అనంతరం ఖాళీ తూటాలను.. పహల్గాం వద్ద లభ్యమైన వాటితో పోల్చి చూశారు. పహల్గాం ఊచకోతలో వాడింది ఈ తుపాకులేనని మంగళవారం తెల్లవారుజామున 4.46 గంటలకు ఆరుగురు ఫోరెన్సిక్ నిపుణులు వీడియోకాల్ ద్వారా నాకు తెలియజేశారు” అని అమిత్ షా పేర్కొన్నారు.

# మనపై తుపాకీ పేల్చినవారికి బిర్యానీ పెట్టారు

### కాంగ్రెస్‌పై విరుచుకుపడిన కేంద్రమంత్రి జేపీ నడ్డా

కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ పాలనలో బాంబు పేలుళ్లు జరగని నగరమే లేదని కేంద్ర మంత్రి జేపీ నడ్డా దుయ్యబట్టారు. వారి హయాంలో ఉగ్రవాదాన్ని చూసీచూడనట్లుగా వదిలేశారని మండిపడ్డారు. రాజ్యసభలో జరుగుతున్న ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో భాగంగా ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష కాంగ్రెస్ పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. “పహల్గాం దాడి, అనంతరం చర్యలపై ఇప్పుడు కేంద్రాన్ని ప్రశ్నిస్తున్న వారు గతంలో వారి పాలనను గుర్తుచేసుకోవాలన్నారు. వారి హయాంలో ఢిల్లీ, వారణాసి, ముంబయి ఇలా ఎన్నో చోట్ల బాంబు పేలుళ్లు సంభవించాయి. అప్పట్లో పేలుళ్లు జరగని నగరమనేదే లేకుండా పోయింది. వందల మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అయినప్పటికీ.. ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. పాకిస్థాన్‌పై కనీసం ఎలాంటి ఒత్తిడి తీసుకురాలేదన్నారు. మనపై బుల్లెట్లు



పేల్చిన వారికి కాంగ్రెస్ బిర్యానీ పెట్టిందని ఎద్దేవా చేశారు. ఉగ్రవాడులు చేస్తున్న వారితో వాణిజ్య బంధాలు పెంచుకుంది” అని జేపీ నడ్డా మండిపడ్డారు.పాక్‌తో సింధూ నదీ జలాల ఒప్పందం అమలు నిలిపివేతను కూడా కాంగ్రెస్ అర్థం చేసుకోలేకపోయిందన్నారు. దేశ భద్రతకు సంబంధించిన విషయాల్లో మోదీ ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబిస్తోందని నడ్డా ఈ సందర్భంగా తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉగ్రదాడుల ఘటనలు తగ్గుముఖం పట్టాయని తెలిపారు. “ఉరిలో ఉగ్రదాడి తర్వాత ప్రధాని మాట్లాడుతూ.. బాధ్యులకు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. మూడు రోజుల తర్వాత మెరుపుదాడులు చేపట్టి ఉగ్ర లాంచ్ ప్యాడ్లను భారత్ ధ్వంసం చేసింది. ఉగ్రవాదం విషయంలో భారత వైఖరి మారిందని చెప్పేందుకు ఆ ఘటనే ఉదాహరణ. మన ప్రతిస్పందన ఎలా ఉంటుందో శత్రువులకు ఈపాటికే అర్థమై ఉంటుంది” అని నడ్డా పేర్కొన్నారు.

# దాయాది దేశంతో మీ లింకులేంటో చెప్పండి

### లోక్‌సభలో కాంగ్రెస్ ఉపనేతను నిలదీసిన అస్సోం సీఎం

పాకిస్థాన్‌తో భారత లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష ఉపనేత గౌరవ్ గొగోయ్ సతీమణికి ఉన్న సన్నిహిత సంబంధాలేమిటని అస్సోం ముఖ్యమంత్రి హిమంత విశ్వశర్మ ప్రశ్నించారు. సెప్టెంబర్ 10వ తేదీలోగా ఆ వివరాలను బహిర్గతం చేయకపోతే.. ఆమెపై రాష్ట్రం ప్రస్తుతం జరుపుతున్న దర్యాప్తును జాతీయ దర్యాప్తు సంస్థకు బదిలీ చేస్తానని హెచ్చరించారు. ఇప్పటికే ఈ విషయంలో లోతైన విచారణ అవసరమని భావించి.. తమ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిందన్నారు. దీనిని ఈ ఏడాది ద్వితీయార్థంలో ఎన్ఐఏకు బదిలీ చేయాలని సూచిస్తానని చెప్పారు.గోగోయ్ సతీమణి ఎలిజిబెత్ కోల్బర్న్ దాయాది దేశాన్ని పలు మార్లు సందర్శించారని భాజపా ఆరోపించింది. అంతేకాదు.. ఆ దేశ జీతంపై పనిచేస్తున్నారంటూ విమర్శించింది. పార్లమెంట్‌లో కూడా ఈ అంశం చర్చకు వచ్చిందన్నారు. దీనిపై గౌరవ్ కూడా సమాధానం చెబుతూ “ప్రధాని మోదీ పాకిస్తాన్‌కు వెళ్లకముందే ముందే అక్కడికి వెళ్లాను. ఆ విషయాన్ని ఆయన ఎందుకు ప్రస్తావిస్తున్నారో తెలియడంలేదు’ అని పేర్కొన్నారు. ప్రభుత్వం వైఫల్యాలను దాచిపెడుతోందని పేర్కొన్నారు.




ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్‌పై మాట్లాడుతూ మన దేశంపై పాక్ కుట్రలను సాగనివ్వకూడదని గౌరవ్ గొగోయ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై సోమవారం సభలో జరిగిన ప్రత్యేక చర్చలో ఆయన మాట్లాడారు. పహల్గాంకు ఉగ్రవాదులు ఎలా రాగలిగారో ప్రభుత్వం చెప్పలేదన్నారు. ఆపరేషన్లో మనం ఎన్ని విమానాలు కోల్పోయాం? సైనిక చర్య నిలిపివేతకు ఎవరి ముందు మోదీ లొంగిపోయారు? పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను స్వాధీనం చేసుకునేది ఎప్పుడు?.. అనేవి వివరించాలని డిమాండ్ చేశారు. దేశానికి, సైన్యానికి అనుకూలంగానే తాము మాట్లాడుతున్నా మని.. శత్రువులుగా మాత్రం తమను పరిగణించవద్దని అన్నారు. ఈ వ్యాఖ్యల తర్వాత హిమంత బిశ్వశర్మ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# రష్యాలో సునామీ బీభత్సం

- భారీ భూకంపం..ఆ వెంటనే హెచ్చరికలు
- ఖాళీ అవుతున్న నగరాలు..రోడ్లపై ట్రాఫిక్
- జపాన్, అమెరికా సహా పలు దేశాల్లో హైఅలర్ట్
- ఒడ్డుకు కొట్టుకొస్తున్న భారీ తిమింగలాలు
- సీ పోర్టులు, ఎయిర్‌పోర్టులు మూసివేత
- పసిఫిక్ తీరప్రాంతంలో అప్రమత్తం






రష్యాలోని కమ్చట్కా ద్వీపకల్పంలో బుధవారం 8.8 తీవ్రతతో తీవ్ర భూకంపం సంభవించింది. ఈ విషయాన్ని జపాన్ వాతావంణ శాఖ వెల్లడించింది. ఈ కారణంగా జపాన్, అమెరికా, గ్వామ్ వంటి పసిఫిక్ తీరప్రాంతాల్లో కూడా సునామీ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఈ ఘటనతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. అప్రమత్తమైన అధికారులు పలు ప్రాంతాల ప్రజలను ఖాళీ చేయ మని ఆదేశాలు జారీ చేశారు. రష్యాలోని పెట్రోపావ్లోవ్స్క్-కమ్చట్స్కీ నగరానికి 126 కిలో మీటర్ల దూరంలో 18 కిలోమీటర్ల లోతులో ఈ భూకంపం సంభవించిందని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే తెలిపింది. ప్రారంభంలో 8.7 తీవ్రతగా నమోదైన ఈ భూ కంపం తర్వాత 8.8గా సవరించబడింది. ఈ తీవ్రత కారణంగా కమ్చట్కా ద్వీపకల్పంలో 3-4 మీటర్ల ఎత్తైన సునామీ అలలు రికా ర్డయ్యాయి. రష్యా అధికారుల ప్రకారం ఈ భూకంపం గత కొన్ని దశాబ్దాలలో అత్యంత శక్తివంతమైనదిగా నమోదైంది.

**సునామీ హెచ్చరికలు**

ఈ భూకంపం తర్వాత జపాన్‌లోని హొక్కైడో ఉత్తర తీరంలో సునామీ అలలు మొదట 30 సెంటీమీటర్ల ఎత్తులో వచ్చినట్లు జపాన్ మీడియా తెలిపింది. జపాన్ ప్రభుత్వం పసిఫిక్ తీరంలోని ప్రజలకు వెంటనే ఖాళీ ఆదేశాలు జారీ చేసింది. సునామీ అలల వల్ల నష్టం సంభవించే అవకాశం ఉంది. తీర ప్రాంతాలు, నదీ తీరాల నుంచి ప్రజలు వెంటనే ఎత్తైన ప్రదేశాలకు లేదా సురక్షిత భవనాలకు వెళ్లాలని తెలిపింది. మళ్లీ ఆదేశాలు వచ్చే వరకు సురక్షిత ప్రదేశాన్ని వదిలి వెళ్లవద్దని జపాన్ అధికారులు పేర్కొన్నారు.

**అమెరికాలో హెచ్చరికలు**

ఈ నేపథ్యంలో అమెరికాలోని హవాయి, అలాస్కా రాష్ట్రాలకు కూడా సునామీ హెచ్చరికలు జారీ అయ్యాయి. హవాయిలో 3 మీటర్ల ఎత్తైన అలలు వచ్చే అవకాశం ఉందని అధికారులు హెచ్చ రించారు. హవాయి రాజధాని హొనోలులు సహా ఓహు దీవిలోని పలు ప్రాంతాలకు తక్షణ స్థలం ఖాళీ ఆదేశాలు జారీ అయ్యాయి. గ్వామ్ దీవిలో 1 నుంచి 3 మీటర్ల ఎత్తైన అలలు వచ్చే ఛాన్స్ ఉందని అమెరికా పసిఫిక్ సునామీ వార్నింగ్ సెంటర్ తెలిపింది.

**ఖాళీ అవుతున్న నగరాలు**

రష్యాలో ఉదయం సంభవించిన భూకంపం ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలను బెంబేలెత్తిస్తోంది. జపాన్, అమెరికా సహా పలు తీరప్రాంతాలకు ఇప్పటికే సునామీ హెచ్చరికలు జారీ అయ్యాయి. దీంతో ప్రజలు నగరాలను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళుతున్నారు. రోడ్లన్నీ వాహనాలతో కిక్కిరిసిపోవడంతో భారీ ట్రాఫిక్ జాం నెలకొంది కమ్చట్కా ద్వీపకల్పం తూర్పు తీరంలోని సముద్రగర్భంలో సంభవించిన భూకంపం ప్రభావంతో సమీప ప్రాంతాలకు ముప్పు పొంచి ఉంది. ఉత్తర కురిల్ దీవుల నుంచి హవాయి ద్వీపసమూహం వరకూ.. అలాగే యునైటెడ్ స్టేట్స్ పశ్చి మ తీరం వరకు సునామీ సైరన్ మోగింది. పసిఫిక్ సముద్ర తీరం వెంబడి అంతటా అధికారులు హై అలర్ట్‌లో జారీ చేశారు. హవాయిపై 10 అడుగుల ఎత్తులో రాకాసి అలలు విరుచు కుపడే అవకాశం ఉండటంతో ప్రజలు నగరాలను ఖాళీ చేస్తున్నారు. రోడ్లన్నీ వాహనాలతో కిక్కిరిసిపోవడంతో భారీ ట్రాఫిక్ జాం నెలకొంది. రష్యాతో పాటు జపాన్, అమెరికా సహా ప్రపం చంలోని పలు దేశాలకు సునామీ హెచ్చరికలు జారీ అయ్యాయి. మొదటి అలలు ఇప్పటికే ఉత్తరాన అలాస్కాను తాకాయి. పసిఫిక్ సునామీ హెచ్చరిక కేంద్రం సునామీ అలలు ఇప్పటికే తీరప్రాంతాలను తాకడం ప్రారంభించాయని ధృవీకరించింది. ప్రస్తుతం హవాయి లో నమోదైన ఎత్తైన అల ఓహు ఉత్తర తీరంలోని హలైవాలో 4 అడుగుల (1.2 మీటర్లు) ఎత్తుకు చేరుకుంది. అలలు దాదాపు 12 నిమిషాల పాటు వచ్చాయి. రష్యాలోని అతి తక్కువ జనాభా కలిగిన పెట్రోపావ్లోవ్స్క్- కమ్చట్కా సమీపంలో బుధవారం తెల్లవా రుజామున 8.8 తీవ్రతతో తీవ్ర భూకంపం సంభవించింది. యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా నమోదైన పది అత్యంత శక్తివంతమైన భూకంపాలలో ఇది ఒకటి.

**రష్యాలో పరిస్థితి..**

రష్యాలోని కమ్చట్కా ద్వీపకల్పంలో సునామీ అలలు 3-4 మీటర్ల ఎత్తుతో తాకాయని అధికారులు తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, ఎవరికి గాయాలు లేనప్పటికీ, ఒక కిం డర్‌గార్టెన్ భవనం దెబ్బతిన్నట్లు కమ్చట్కా ఎమర్జెన్సీ సిట్యు యేషన్స్ మంత్రి సెర్గీ లెబెదెవ్ తెలిపారు.

**జపాన్ అణుశక్తి కేంద్రం ఖాళీ**

టోక్యో: రష్యా తూర్పు తీరంలో బుధవారం తెల్లవారుజామున సంభవించిన భారీ భూకంపం పసిఫిక్ మహాసముద్రంలో కలక లం రేపింది. భూకంపం ఎఫెక్ట్ సమీప దేశాలనూ తాకింది. జపాన్ సహా పలు తీర ప్రాంతాల్లో సునామీ అలలు ఉవ్వెత్తున ఎగసిప డుతూ ప్రజలను భయకంపితులను చేస్తున్నాయి. సముద్రంలో సుమారు 3 మీటర్ల ఎత్తున అలలు విధ్యంసం సృష్టించడంతో తీరా లను భారీగా నీరు ముంచెత్తింది. లోతట్టు జలాల్లో జీవించే భారీ తిమింగలాలు సైతం తీరానికి కొట్టుకొచ్చాయి. జపాన్‌లోని చింబా తీరంలో కనిపించిన ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పసిఫిక్ సముద్రంలో పుట్టుకొచ్చిన సునామీ జపాన్‌ను తీరప్రాంతాలను వణికిస్తోంది. రేడియేషన్ లీకేజీ సమస్య తలెత్త డంతో ఫుకుషిమా డయిచీ అణు కర్మాగారాన్ని ఖాళీ చేయిస్తున్నా రు. ఇప్పటికే సిబ్బందిని తాత్కాలికంగా సురక్షిత ప్రాంతాలకు తర లించినట్టు సమాచారం. ఇదిలా ఉంటే 2011 సునామీ సమయం లో ఫుకిషిమా న్యూక్లియర్ ప్లాంట్ భారీగా దెబ్బతింది. సుమారు 19 వేల మంది మరణించారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి మళ్లీ వస్తుందేమో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**సీ పోర్టులు, ఎయిర్‌పోర్టులు మూసివేత**

జపాన్ పసిఫిక్ తీరంలోని పలు ప్రాంతాల్లో సునామీ ప్రభావం గణనీయంగా కనిపిస్తోంది. టొకచాయ్ పోర్టులో 40 సెంటీ మీట ర్లు, ఇషినోమాకి పోర్టులో 50 సెంటీమీటర్ల ఎత్తున అలలు ఎగసిప డ్డాయి. ఎరిమో పట్టణంలో 30 సెంటీమీటర్ల మేర అలలు రాగా.. థోకు, హస్సంకి, కాంటో ప్రాంతాల్లో కూడా భారీఎత్తున అలల ప్రభావం కనిపించింది. అలాగే, పశ్చిమ జపాన్‌లోని సెండాయ్ విమానాశ్రయం తాత్కాలికంగా మూసేశారు. పలు విమానాలను దారి మళ్లించారు. ప్రధానం గా, తీరప్రాంతాలకు సమీపంలో ఉన్న విమానాశ్రయాల్లో హై అలర్ట్ కొనసాగుతోంది.

## భారత్‌పై 25 శాతం సుంకాలు

*రేపటి నుంచే అమల్లోకి.. ట్రంప్ ప్రకటన*



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై చర్యలకు ఉపక్రమించారు. మన దేశ వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఆగస్టు 1 నుంచి ఇవి అమల్లోకి రానున్నట్లు చెప్పారు. అమెరికా వస్తువులపై భారత్ ఎక్కువ సుంకాలు విధిస్తోందన్నారు.

రష్యా నుంచి భారత్ ఎక్కువగా సైనిక ఉత్పత్తులు కొంటోందని, ముఖ్యంగా చమురును అధికంగా దిగుమతి చేసుకుంటుందని చెప్పారు. మిత్రదేశమైనప్పటికీ భారత్‌తో తమ వ్యాపారం తక్కువేనని ట్రంప్ వ్యాఖ్యానించడం గమనార్హం.

## విక్రయానికి బిల్‌గేట్స్ నౌక

*ధర ఎంతో తెలుసా?*

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌కు చెందిన విలాసవంతమైన నౌకను అమ్మకానికి వచ్చింది. ఈ విలాస నౌకను యూరప్‌లోని మొనాకోలో సెప్టెంబర్ 24-27 తేదీలలో నిర్వహించనున్న మొనాకో యాట్ షోలో విక్రయానికి ఉంచినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. లిక్విడ్ హైడ్రోజ న్‌తో నడిచే ఈ నౌకను 645 మిలియన్ డాలర్ల (రూ.5,629 కోట్లు)కు విక్రయించనున్నట్లు తెలుస్తోంది. ఈ నౌకను రూపొం దించడానికి నెదర్లాండ్‌కు చెందిన ఫెర్షిప్ సంస్థ ఐదేళ్లు శ్రమించింది. 390 అడుగుల పొడవైన ఈ లగ్జరీ నౌకలో ఏడు డెక్లు, బాస్కెట్ బాల్ కోర్టు, సినిమా థియేటర్, పలు హాట్ టబ్‌లు, ఒక ప్రైవేట్ ఆస్పత్రి, నాలుగు అంతస్తుల భవంతి, పలు కార్యాలయాలు, లగ్జరీ స్లైడింగ్ బాల్కనీలు, అనేక అతిథి క్యాబి న్లు, లైబ్రరీలు, విశాలమైన టెర్రస్ వంటి విలాసవంతమైన సదు పాయాలు ఉన్నట్లు తెలుస్తోంది. దానిని కొనుగోలు చేసినప్పటి నుంచి ఇప్పటివరకు బిల్‌గేట్స్ అందులో ఒక్కసారి కూడా అడు గు పెట్టలేదని సన్నిహిత వర్గాలు పేర్కొన్నాయి.



అయితే ఈ నౌక ను వేలంలో గ్రీన్ ఫర్ లైఫ్ ఎన్విరాన్‌మెంటల్ సంస్థ సీఈఓ, కెనడియన్ మిలియనీర్ పాట్రిక్ డోవిగి కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపాయి. ఫోర్బ్స్ 2025 ప్రపంచ బిలియనీర్ ఇండెక్స్ ప్రకారం.. బిల్ గేట్స్ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ధనవంతుల్లో 13వ స్థానంలో ఉన్నారు. ఆయన నికర సంపద విలువ సుమారు 102.2 బిలియన్ డాలర్లు.

# ఐదు రికార్డులపై శుభ్‌మాన్ గిల్ ఫోకస్



ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో టీం ఇండియా ప్రస్తుతం 1-2తో వెనుకంజలో ఉన్నా కూడా..కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ మాత్రం తన బ్యాటింగ్‌తో అందరినీ మెప్పిస్తున్నాడు. ఇప్పటివరకు 8 ఇన్నింగ్స్‌ల్లో గిల్ 722 పరుగులు చేసి 90.25 సగటుతో రాణిస్తున్నాడు. నాలుగు శతకాలతో జైత్రయాత్ర సాగిస్తున్న గిల్ ఇప్పుడు ఐదో, చివరి టెస్ట్‌లో ఐదు ప్రపంచ రికార్డులను ఛేదించే అరుదైన ఛాన్స్ కలిగి ఉన్నాడు. మంచి ఫామ్‌లో ఉన్న గిల్‌కి ఇది చారిత్రాత్మక మ్యాచ్ కానుంది.

**మరో శతకం సాధిస్తే..**

ఒక్క శతకం మిగిలి ఉంది గిల్‌కు.. అది కూడా సాధిస్తే విండీస్ దిగ్గజం క్లైడ్ వాల్కాట్ పేరిట ఉన్న ప్రపంచ రికార్డును సమం చేస్తాడు. 1955లో వాల్కాట్ ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లో 5 శతకాలు సాధించారు. 89 ఏళ్లుగా ఆ రికార్డు మాత్రమే ఉంది. ఇప్పటివరకు గిల్ నాలుగు శతకాలు చేశాడు. ఓవల్‌లో ఐదో శతకం సాధిస్తే, వాల్కాట్ ప్రపంచ రికార్డును చేరుకుంటాడు.

**వాల్కాట్‌ను దాటి పోతాడా?**

వాల్కాట్ 1955 సిరీస్‌లో మొత్తం 827 పరుగులు చేశాడు. గిల్ ఇప్పటి వరకు 722 పరుగులు చేసినా, ఓవల్ టెస్ట్‌లో రెండు పెద్ద ఇన్నింగ్స్‌లు ఆడగలిగితే ఈ రికార్డును బ్రేక్ చేయవచ్చు. ఇది కేవలం ప్రపంచ రికార్డుగానే కాకుండా, గిల్ కెరీర్‌కు ఒక అరుదైన మైలురాయిగా నిలవనుంది.

**బ్రాడ్‌మాన్ రికార్డు కూడా..**

1936-37 ఆశెస్ సిరీస్‌లో డాన్ బ్రాడ్‌మాన్ కెప్టెన్‌గా 810 పరుగులు చేశాడు. టెస్టు సిరీస్‌లో కెప్టెన్‌గా చేసిన అత్యధిక పరుగుల రికార్డు ఇది. గిల్ ఇప్పటివరకు 722 పరుగులు చేశాడు. అంటే ఇంకా 89 పరుగులు చేస్తే బ్రాడ్‌మాన్ రికార్డు కూడా బ్రేక్ అవుతుంది.

**సునీల్ గవాస్కర్ భారత రికార్డు కూడా**

గవాస్కర్ 1971లో వెస్టిండీస్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో 774 పరుగులు చేశాడు. భారత ఆటగాళ్లలో టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఘనత ఆయనదే. ఇప్పుడు గిల్ కేవలం 53 పరుగులు చేస్తే ఈ రికార్డును అధిగమిస్తాడు. ఓవల్ టెస్ట్‌లో గిల్ ఫామ్‌లో ఉంటే ఇది సాధ్యమేనని విశ్లేషకులు అభిప్రాయప డుతున్నారు.

**కోహ్లీతో సమానంగా గిల్**

ఒకే టెస్టు సిరీస్‌లో నాలుగు శతకాలు చేసిన ఆటగాళ్ల జాబితాలో గిల్ ఇప్పటికే దిగ్గజాలైన గవాస్కర్, విరాట్ కోహ్లీతో చేరిపోయాడు. ఐదో శతకం సాధిస్తే ఈ ఇద్దరినీ వెనక్కి నెట్టి ప్రత్యేక గుర్తింపు దక్కించుకోనున్నాడు. ఓవల్‌లో చివరి టెస్ట్ ప్రారంభం కాకముందే అభిమానులు గిల్‌పై భారీ అంచనాలు పెట్టుకున్నారు.

## ప్రపంచ లెజెండ్స్ నుంచి వైదొలిగిన భారత్

**ఫైనల్‌కు పాకిస్థాన్ జట్టు**




ప్రపంచ ఛాంపియన్స్ లెజెండ్స్ టోర్నీ నుంచి భారత జట్టు వైదొలిగింది. పాకిస్థాన్‌లో సెమీ-ఫైనల్ ఆడేందుకు భారత జట్టు నిరాకరించింది. దీంతో టోర్నీ నుంచి భారత జట్టు వైదొలగగా, పాకిస్థాన్ ఫైనల్‌కు చేరుకుంది. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఈ నెల 31వ తేదీన భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య సెమీ-ఫైనల్ మ్యాచ్ జరగాల్సి ఉంది. అయితే ఇటీవల ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఆ మ్యాచ్ ఆడేందుకు భారత్ నిరా కరించింది. ఈ నిర్ణయంతో ఈ టోర్నీ నుంచి భారత్ అధికారికం గా నిష్క్రమించినట్లైంది. దీంతో పాకిస్థాన్ జట్టు నేరుగా ఫైనల్ మ్యాచ్‌కు అర్హత సాధించింది. లీగ్ దశలో కూడా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ రద్దయింది. దీంతో ఇరు జట్లకు చెరో పాయింట్ ఇచ్చారు. సెమీస్‌లో భారత్ ఆడకూడదని నిర్ణ యించుకుంది కాబట్టి పాకిస్థాన్‌కు మార్గం సుగమం అయింది. యువరాజ్ సింగ్ నాయకత్వంలోని భారత జట్టు తన చివరి లీగ్ మ్యాచ్‌లో వెస్టిండీస్‌ను ఓడించి పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో నిలిచి సెమీస్‌కు అర్హత సాధించింది. దీంతో తొలి స్థానంలో ఉన్న పాకిస్థాన్‌తో సెమీ-ఫైనల్ మ్యాచ్ ఆడాల్సి వచ్చిం ది. మరో సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్లు తలపడబోతున్నాయి. ఆ మ్యాచ్‌లో గెలిచే జట్టు ఆగస్ట్ రెండో తేదీ న ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగే ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో తలపడబో తోంది. కాగా, పాకిస్థాన్‌తో భారత జట్టు సెమీస్ మ్యాచ్ ఆడుతుం దని మొదట్లో వార్తలు వచ్చాయి. అయితే భారత్-పాక్ మ్యాచ్ స్పాన్సర్‌షిప్ నుంచి వైదొలుగుతున్నట్టు ఈజ్ మై ట్రిప్ వ్యవస్థాప కుడు నిషాంత్ పిట్టి సోషల్ మీడియా ద్వారా ప్రకటించాడు. క్రికెట్, టెర్రరిజం కలిసి ప్రయాణించలేవని కామెంట్ చేశారు. తాజాగా పాక్‌తో ఆడకూడదని భారత ఆటగాళ్లు నిర్ణయిం చుకున్నారు.

## బుమ్రా దూరమైతే ఎవరొస్తారు?

**పోటీలో అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ**

**ఆసక్తికరంగా భారత జట్టు కూర్పు**

**నేటి నుంచే ఆఖరి టెస్టు**




లండన్: వీరోచిత పోరాటంతో నాలుగో టెస్టును డ్రా చేసుకొన్న భారత్.. సిరీస్ ఆశలను సజీవంగా నిలబెట్టుకొంది. గురువారం నుంచి ఓవల్‌లో జరిగే ఐదో ఆఖరి టెస్ట్‌లో గెలిచి సిరీస్‌ను సమం చేయాలన్న పట్టుదలతో ఉంది. ఈ నేపథ్యంలో టీమిండియా తుది జట్టు కూర్పు ఆసక్తిగా మారింది. అయితే, పరిస్థితులను బట్టి ఊహించిన దానికంటే ఎక్కువ మార్పులు చోటు చేసుకొనే అవకాశం ఉందని సమాచారం. ముఖ్యంగా వికెట్లు పడగొట్టగల బౌలర్ కోసం భారత్ వెదుకుతోంది. స్టార్ పేసర్ బుమ్రా విషయం సస్పెన్స్‌గా మారింది. మాంచెస్టర్ టెస్ట్‌లో పేస్ తగ్గించి బౌలింగ్ చేయడంతో అతడి ఫిట్‌నెస్‌పై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కానీ, బుమ్రా బౌలింగ్ చేసేంత ఫిట్‌గా ఉన్నాడని బ్యాటింగ్ కోచ్ సితాన్షు కొటక్ చెప్పాడు. కానీ, టీమ్ మేనేజ్‌మెంట్ మాత్రం మ్యాచ్ ముందు మాత్రమే బుమ్రాపై ఓ నిర్ణయానికి వచ్చే అవ కాశం ఉందని తెలుస్తోంది. నాలుగు టెస్ట్‌ల్లో కలిపి బుమ్రా దాదాపు 120 ఓవర్లు బౌల్ చేశాడు. ఒక్క ఓల్డ్ ట్రాఫోర్డ్‌లోనే 33 ఓవర్లు వేశాడు. ఒకవేళ బుమ్రాకు విశ్రాంతినిస్తే.. అతడి స్థానాన్ని ఎవరితో భర్తీ చేయాలనేది పిచ్ పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది. కాగా, స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను గత నాలుగు మ్యాచ్ లుగా బెంచ్‌కే పరిమితం చేయడంపై విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. దీంతో అతడికి ఆఖరి టెస్ట్‌లో ఆడించడం ఖాయంగా భావిస్తున్నారు. గాయపడిన పేసర్లు అర్ష్‌దీప్, ఆకాశ్‌దీప్ కూడా ఫిట్‌నెస్ సాధించారని కోచ్ గంభీర్ తెలిపాడు. అయితే, అన్షుల్ కంబోజ్, శార్దూల్ ఠాకూర్‌పై వేటు పడుతుందన్న ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. కాంబోజ్ స్థానంలో ఆకాశ్‌దీప్ రీఎంట్రీ ఇవ్వనుండగా.. బుమ్రా దూరమైతే ఆ స్థానం కోసం అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ పోటీలో ఉన్నారు. అయితే అర్ష్‌దీప్ ఎంపిక దాదాపు ఖరారైనట్టే చెబుతున్నారు. ఇక శార్దూల్ బంతితో తీవ్రం గా నిరాశపర్చడం.. కుల్దీప్‌కు మార్గం సుగమం చేసిందని భావి స్తున్నారు. బ్యాటింగ్ విభాగంలో పెద్దగా మార్పులు లేవని తెలుస్తోంది. గాయపడిన రిషబ్ పంత్ సిరీస్ నుంచి అవుట్ కాగా.. అతడి స్థానంలో ధ్రువ్ జురెల్ ఆడడం దాదాపుగా ఖరారైంది.

## ఇంగ్లండ్‌కు ఎదురుదెబ్బ..

**ఐదో టెస్ట్‌కు కెప్టెన్ బెన్‌స్టోక్స్ దూరం**




భారత్‌తో ఐదో టెస్ట్ మ్యాచ్‌కు ముందు ఇంగ్లండ్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు కెప్టెన్, ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్ గాయం కారణంగా చివరి టెస్ట్ ఆడడం లేదు. ఐదు టెస్ట్‌ల సిరీస్ లో భాగంగా జరగాల్సిన చివరి మ్యాచ్ గురువారం నుంచి కెన్నింగ్ టవల్ మైదానంలో ప్రారంభం కాబోతోంది. ఇప్పటికే ఇంగ్లండ్ జట్టు ఈ సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో ఉన్న సంగతి తెలిసిందే. చివరి మ్యాచ్‌లో టీమిండియా గెలిస్తేనే సిరీస్‌ను డ్రా చేసుకోగ లుగుతుంది. ఇలాంటి కీలక మ్యాచ్‌కు కెప్టెన్ బెన్ స్టోక్స్ దూరం కాబోతున్నాడు. కుడి భుజానికి గాయం కావడంతో స్టోక్స్ చివరి టెస్ట్ ఆడడం లేదు. ఈ సిరీస్‌లో బెన్ స్టోక్స్ అద్భుత ప్రదర్శన చేశా డు. మొత్తం 17 వికెట్లు తీసి ఈ సిరీస్‌లో టాప్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. అలాగే ఏడు ఇన్నింగ్స్‌ల్లో ఒక సెంచరీతో సహా 304 పరుగులు చేశాడు. డ్రాగా ముగిసిన మాంచెస్టర్ టెస్ట్ మ్యాచ్‌లో ఆల్ రౌండ్ ప్రదర్శన చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. కాగా, బెన్ స్టోక్స్ గైర్హాజరు నేపథ్యంలో ఓలీ పోప్ ఇంగ్లండ్ జట్టుకు నాయకత్వం వహించబోతున్నాడు. ఐదో టెస్ట్ మ్యాచ్‌లో ఆడబోయే తుది జట్టును ఇంగ్లండ్ జట్టు తాజాగా ప్రకటించింది.

**ఇంగ్లండ్ తుది జట్టు:** జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఓలీ పోప్ (కెప్టెన్), జో రూట్, హ్యారీ బ్రూక్, జాకబ్ బెథెల్, జేమీ స్మిత్, క్రిస్ వోక్స్, గస్ అట్కిన్సన్, జేమీ ఓవర్టన్, జోష్ టంగ్

# సర్దార్‌జీకి థియేటర్ల కొరత?

హీరో అజయ్ దేవగణ్ సినిమా 'సన్ ఆఫ్ సర్దార్ 2'కి థియేటర్ల కొరత కనిపిస్తోంది. సినిమా జులై 25న రిలీజ్ కావాల్సి ఉంది. 'సైయారా' హిట్‌తో ఆగస్టు 1కి వాయిదా వేశారు. 'మహావతార్ నరసింహ' విజయవంతంగా ప్రదర్శితమవుతున్నందున అప్పుడూ 'సన్ ఆఫ్ సర్దార్ 2'కు థియేటర్ల లభ్యతలో ఇబ్బందులు తప్పేలా లేదు. సింగిల్ స్క్రీన్, చిన్న థియేటర్లలో 60 శాతం లక్ష్యంగా ఈ సినిమాను విడుదల చేయాలని పంపిణీదారులు లక్ష్యంగా పెట్టుకున్నట్టు సమాచారం. కానీ క్షేత్రస్థాయిలో.. కేవలం 35 శాతంతోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితులు తలెత్తాయి. ప్రేక్షకులు ఆదరణవున్న నేపథ్యంలో.. చాలా థియేటర్ల యాజమాన్యాలు 'సైయారా', 'మహావతార్ నరసింహ' చిత్రాల ప్రదర్శనకే మొగ్గు చూపుతున్నాయి. ఇక 'సన్ ఆఫ్ సర్దార్ 2' విడుదలకానున్న



తేదీనే షాజియా ఇక్బాల్ నటించిన 'ధడక్ 2' కూడా రిలీజ్ కానుంది. ఈ చిత్రాన్ని కేవలం 1,000 స్క్రీన్లలో విడుదల చేయనున్నారు. ప్రేక్షకులను ఆకర్షించడానికి.. 'సన్ ఆఫ్ సర్దార్ 2', 'ధడక్ 2'.. రెండు చిత్రాల వారు ఎంపిక చేసిన కూపన్ కోడ్లను ఉపయోగించి 50శాతం టికెట్ డిస్కౌంట్లను అందించనున్నట్టు తెలుస్తోంది. అయినప్పటికీ 'సైయారా', 'మహావతార్ నరసింహ' కోసం ఇంకా ప్రేక్షకులు క్యూ కడుతున్న నేపథ్యంలో థియేటర్ల లభ్యత విషయంలో 'సన్ ఆఫ్ సర్దార్ 2'కు ఇబ్బందులు తప్పేలా లేదు.

## వాళ్లిచ్చే కోట్లకంటే
# వీళ్లిచ్చే వందే ముఖ్యం



ఆమిర్ ఖాన్ చిత్రం 'సితారే జమీన్ పర్' ప్రేక్షకుల మన్ననలు, విమర్శకుల ప్రశంసలందుకుంది. థియేటర్‌లో విజయం సాధించిన చిత్రం ఆగస్టు 1నుంచి రూ.100అద్దె ప్రాతిపదికన ఆమిర్ అధికారిక యూట్యూబ్ ఛానల్లో అందుబాటులోకి రానుంది. దీనిపై ఆమిర్ మాట్లాడుతూ, తాను ఆదినుంచీ ఓటీటీ వ్యవస్థకు వ్యతిరేకినేనన్నారు."నా చిన్నతనంలో మేం ఇరుగుపొరుగు వారితో కలిసి సినిమా చూసేవాళ్లం.ఇప్పుడీ చిత్రాన్ని యూట్యూబ్‌లో విడుదల చేయడానికి ఇదే ప్రధాన కారణం. రూ.100పెట్టి కుటుంబంలోని వారంతా దీన్ని చూడొచ్చు. ఇరుగుపొరుగు వారంతా కలిసి ఒకేచోట దీన్ని వీక్షించొచ్చు. 100మంది ఒకేచోట కూర్చొని దీన్ని చూస్తే ఒక్కొక్కరికి రూ.1 కూడా పడదు. భారతదేశంలోని ప్రతి మూలకు ఈ సినిమా చేరాలి. అందరూ దీనిలోని సందేశాన్ని అర్థం చేసుకోవాలి. అప్పుడే మేం విజయం సాధించినట్టు భావిస్తాం. ఓటీటీ కంపెనీలు ఇచ్చే రూ.125 కోట్లకంటే ఆడియన్స్ ఇచ్చే రూ.100 నాకు ఎక్కువ. వాళ్ల ప్రేమాభిమానాలే నాకు ముఖ్యం. నా సినిమా నచ్చితే వాళ్లు కచ్చితంగా ఆదరిస్తారన్న నమ్మకం ఉంది. ఓటీటీల వల్ల భవిష్యత్తులో ఇండస్ట్రీ ప్రమాదంలో పడే అవకాశం ఉంది" అన్నారు. ఇక ఇటీవల విడుదలై భారీ వసూళ్లు సొంతం చేసుకుంటోన్న 'సైయారా'పై ఆమిర్ తన అభిప్రాయాన్ని తెలిపారు. ఈ విజయం తనని ఆశ్చర్యానికి గురిచేయలేదన్నారు. ప్రస్తుతతరానికి సరిపోయే కథ కాబట్టి ఆదరణ సొంతం చేసుకుందన్నారు. తాను ఒక తరానికి సరిపోయే కథ కాకుండా అందరికీ నచ్చే అంశాలతో సినిమా తీస్తానన్నారు.


## ఎవరి కోసమే
# నేను మారను

తనకు నచ్చిన తనను ఎవరికోసమో మార్చుకోలేనంటున్నాడు హీరో విజయ్ దేవరకొండ. తన మనసుకు తోచిందే మాట్లాడుతానని స్పష్టం చేస్తున్నాడు. మునుపటితో పోలిస్తే ప్రస్తుతం పద్ధతిగా మాట్లాడుతున్న విజయ్‌లో మార్పేంటన్న మీడియా ప్రశ్నకు –"నేనెప్పుడూ నాకు ఏది అనిపిస్తే అదే మాట్లాడతా. ఈరోజు ఇలా మాట్లాడాలని అనిపిస్తోంది. ఎవరూ నన్ను తక్కువ చేసి మాట్లాడకూడదు. నన్ను నేను ప్రొటెక్ట్ చేసుకోవాలి. నేను అనుకున్నది సాధించాలి అన్న ఆలోచనలతో కెరీర్ ప్రారంభంలో దూకుడుగా ఉన్నానేమో. సినిమాల్లోనూ చూస్తుంటాం కదా. హీరో ముందుగా పవర్ఫుల్‌గా ఉంటాడు. అమ్మ, అమ్మాయి ఎవరో ఒకరివల్ల తర్వాత సాఫ్ట్ అయిపోతాడు" అని పేర్కొన్నారు. ఇది 'కింగ్డమ్'లో పోషించిన పాత్రవల్ల వచ్చినా మెచ్యూరిటీనా? గత అనుభవాల వల్ల వచ్చిందా? అని ప్రశ్నకు.. వయసు పెరుగుతోంది కదా అని సరదాగా అన్నారు. ఆ తర్వాత, జీవితం అన్నీ నేర్పిస్తుందని పేర్కొన్నారు.



# ఆ విషయంలో దివ్యాంగుడినే..

హిందీ సినిమాల విషయంలో తనకు పెద్దగా అనుభవం లేదంటున్నారు దర్శకుడు మురుగదాస్. వైవిధ్యమైన కథలను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడంలో మురుగదాస్‌ది సెపరేట్ ట్రాక్. ప్రస్తుతం శివకార్తికేయన్ ప్రధాన పాత్రలో 'మదరాసి'ని రూపొందిస్తున్న ఈ టాలెంటెడ్ దర్శకుడు.. సల్మానాఖాన్ హీరోగా వచ్చిన 'సికందర్'ను తెరకెక్కించిన విషయం తెలిసిందే. ఆ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేదు. దీనిపై స్పందిస్తూ.. భాష విషయంలో కొంత గందరగోళానికి గురైనట్లు తెలిపారు. "నా మాతృభాష (తమిళ్)లో ప్రాజెక్టులు చేయడం సులువు. బలంగా కూడా అనిపిస్తుంది. ఇక్కడి వారికి ఏ కథ నచ్చుతుందో నాకు తెలుసు. సోషల్ మీడియాలో డైలాగులు, వైరలయ్యే క్యాప్షన్లపై నాకు అవగాహన ఉంటుంది. యువతకు ఏం నచ్చుతుందో తెలుస్తుంది. ఇతర భాషల విషయంలో ఇది పూర్తి భిన్నంగా ఉంటుంది. నా స్క్రిప్ట్, స్క్రీన్‌ప్లేలపై మాత్రమే ఆధారపడాలి. తెలుగులో కొంతవరకూ ఫర్వాలేదు. కానీ, హిందీ విషయంలో నాకు ఏమీ అర్థం కాదు. నేను స్క్రిప్ట్



ఇస్తాను. దాన్ని వాళ్లు ఇంగ్లీష్‌లోకి తర్వాత హిందీలోకి అనువదిస్తారు. నేను రాసుకున్న సన్నివేశంపై నాకు ఒక ఆలోచన ఉంటుంది. కానీ, తెరకెక్కించే సమయానికి డైలాగుల విషయంలో గందరగోళం ఏర్పడుతుంది. అందుకే హిందీ చిత్రాలకు వర్క్ చేసే సమయంలో నేను దివ్యాంగుడిని అవుతాను" అని మురుగదాస్ వివరించారు.

## అలా.. చెంపదెబ్బలు తిన్నా!

1998లో నాగార్జున, రమ్యకృష్ణ, ఇషా కొప్పికర్ ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం 'చంద్రలేఖ'. కృష్ణవంశీ దర్శకత్వం వహించిన సినిమా మ్యూజికల్ హిట్‌గా నిలిచింది. దీని చిత్రీకరణ సమయంలో జరిగిన ఓ సంఘటనను ఇషా కొప్పికర్ తాజాగా గుర్తు చేసుకున్నారు. ఇందులోని ఓ సన్నివేశం బాగా రావడానికి నాగార్జునతో కావాలనే చెంపదెబ్బలు కొట్టించుకున్నట్టు ఆమె వెల్లడించారు.

"చంద్రలేఖ' నాకు రెండో సినిమా. ఇందులో నాగార్జున నన్ను కోపంగా కొట్టే సన్నివేశం ఒకటి ఉంటుంది. సీన్ బాగా రావడం కోసం నేను ఆయనతో నిజంగానే కొట్టమని చెప్పాను. ఆయన మొదట చాలా చిన్నగా కొట్టారు. దీంతో ఆ సన్నివేశం సరిగ్గా రాలేదు. 'నాకు కోపం రావడం లేదు. మీరు గట్టిగానే కొట్టండి' అని మరోసారి చెప్పా. ఆ సీన్ బాగా రావడం కోసం రీటేక్‌లు తీసుకున్నారు. దీంతో 14, 15సార్లు నా చెంపపై గట్టిగా కొట్టారు. సన్నివేశం అయ్యాక చూస్తే.. మొహమంతా కందిపోయింది. చెంపమీద వాతలు పడ్డాయి. దీంతో నాగార్జున బాధపడి క్షమాపణలు చెప్పారు. నేను వద్దని వారించాను. సన్నివేశం డిమాండ్ చేస్తే ఇలాంటివి సహజమన్నాను" అంటూ అప్పటి విషయాన్ని ఇషా గుర్తుచేసుకున్నారు. 1997లో 'వరప్రసాద్' అనే సినిమాలో అతిథి పాత్రతో ఇండస్ట్రీకి పరిచయమైన ఇషా.. రెండో సినిమానే నాగార్జున సరసన నటించారు. దీని తర్వాత వరుస తెలుగు, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో అలరించారు. 50కు పైగా సినిమాలు, పలు వెబ్‌సిరీస్‌ల్లో నటించారు. 2017లో నిఖిల్ హీరోగా వచ్చిన 'కేశవ'లో తెలుగులో చివరిసారి కనిపించారు.

# తెరకెక్కనున్న ఇండోర్ మర్డర్

మేఘాలయ 'హనీమూన్ హత్య' కేసు త్వరలో వెండితెర కెక్కనుంది. బాలీవుడ్ దర్శకుడు ఎస్పీ నింబావత్ అందుకు సిద్ధమయ్యారు. మృతుడు రాజా రఘువంశీ కుటుంబీకులు సైతం సమ్మతించారు. 'హనీమూన్ ఇన్ షిల్లాంగ్' పేరిట చిత్రాన్ని తీసుకురానున్నారు. "ఈ హత్య కేసుపై సినిమా తీసేందుకు మేం అంగీకరించాం. మా సోదరుడి మృతిని వెండితెర పైకి తీసుకొస్తేనే.. ఎవరిది తప్పు..? ఎవరిది ఒప్పు? అనేది ప్రజలు తెలుసుకుంటారు అని మేం విశ్వసిస్తున్నాం" అని మృతుడు రాజా రఘువంశీ సోదరుడు సచిన్ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా దర్శకుడు నింబావత్ మాట్లాడుతూ.."భవిష్యత్తులో ఇలాంటి ఘోరాలుఆగాలనే ఉద్దేశంతోనే ఈ సినిమా తీసేందుకు సిద్ధమయ్యాం. ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తయ్యాయి. 80శాతం చిత్రాన్ని ఇండోర్‌లో, 20శాతం సీన్లు మేఘాలయలో తెరకెక్కిస్తాం" అని తెలిపారు. అయితే, ఈ చిత్రంలో నటించే నటీనటుల వివరాలను వెల్లడించలేదు.

### కేసు ఉదంతమిదే..

మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ కుటుంబం ట్రాన్స్‌పోర్టు వ్యాపారం చేస్తోంది. ఈ ఏడాది మే 11న అతడికి సోనమ్‌తో వివాహం జరగ్గా.. 20న హనీమూన్ కోసం నవ దంపతులు మేఘాలయకు వెళ్లారు. తర్వాత వీరు కనిపించ కుండా పోవడంతో కుటుంబీకులు ఆందోళనకు గురై పోలీసులను ఆశ్రయించారు. ఈ క్రమంలోనే అదృశ్యమైన 11రోజుల తర్వాత రాజా రఘువంశీ మృతదేహాన్ని సోహాలోని ఓ జలపాతం సమీపంలో లోతైన లోయలో పోలీసులు గుర్తించారు. అతడి శరీరంపై కత్తిగాయాలు ఉండటంతోపోలీసులు హత్యగా అనుమానించారు. అనంతరం సోనమ్ కోసం గాలించగా.. ఉన్నట్టుండి జూన్ 7న ఆమె ఉత్తరప్రదేశ్‌లోని గాజీపూర్‌లో ప్రత్యక్షమైంది. ప్రియుడితో కలిసి ఆమే భర్తను హత్య చేసినట్టు ప్రాథమిక విచారణలో తేలింది. దీంతో పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. ఆమెకు సహకరించిన ప్రియుడు రాజ్ కుశ్వాహా, మరో ఇద్దరు నిందితులను కూడా పోలీసులు అరెస్టు చేశారు.



## భారత సేననుచూసి
# దేశం గర్విస్తోంది

పహల్గాం దాడుల ఉగ్రవాదులను సైనిక దళాలు మట్టుబెట్టిన ఘటనపై నటుడు అనుపమ్ ఖేర్ భారత సాయుధ దళాలను అభినందించారు. ప్రధాని నరేంద్రమోదీని ప్రశంసించారు. "మన పౌరులు 26మందిని దారుణంగా చంపిన నేరస్థులను అంతం చేసినందుకు ప్రభుత్వానికి అభినందనలు. ఇలాంటి అమానవీయ ఘటనలపై చర్యలు కచ్చితంగా తీసుకోవాలి. ప్రభుత్వం వీరిని అంతం చేస్తుందనే నమ్మకం నాకు మొదటినుంచి ఉంది. కాకపోతే దీనికి సమయం పడుతుంది అనుకున్నాను. రాత్రికి రాత్రే ఇలాంటివి జరగవు. మన సాయుధ దళాల విషయంలో నేను గర్వపడుతున్నాను. వారివల్లే ఇది సాధ్యమైంది. అమాయక ప్రజలనువారి భార్యల ముందే చంపినందుకు ప్రతీకారం



తీర్చుకోలేకపోతే అంతకంటే బాధాకరమైన విషయం మరొకటి ఉండదు. ఇప్పుడు మన సైన్యం చేసిన పనికి దేశమంతా గర్విస్తోంది" అని అనుపమ్ ఖేర్ అభినందించారు. జమ్మూకశ్మీర్‌లో సోమవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో సైన్యం భారీ విజయం సాధించింది. ముగ్గురు కీలక ఉగ్రవాదులను అంతమొందించింది. వీరిలో పహల్గాం ఉగ్రదాడికి కుట్రపన్నిన ముష్కరుడూ ఉన్నాడు. 'ఆపరేషన్ మహాదేవ్' పేరుతో సైన్యానికి చెందిన ఎలైట్ పారాకమాండోలు చేపట్టిన ఈ ఆపరేషన్‌లో పహల్గాం ఉగ్రదాడికి సూత్రధారిగా భావిస్తున్న సులేమాన్ అలియాస్ ఆసిఫ్‌తోపాటు అతడి ఇద్దరు అనుచరులు హతమైన విషయం తెలిసిందే.